# విశాల భారతి
తెలుగు దినపత్రిక
07-12-2025
www.vishalabharati.com
epaper.vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
సంపుటి:3 సంచిక: 337




## కళ్లుచెదిరేలా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

- అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సమ్మిట్
- అత్యాధునికంగా ముస్తాబవుతున్న తెలంగాణ ఎట్రాక్షన్స్
- చార్మినార్, సెక్రటేరియట్ వద్ద 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్
- హుస్సేన్ సాగర్‌లో స్పెషల్ గా వాటర్ థీమ్
- ఎయిర్ పోర్టు నుంచి వేదికదాకా భారీ ఎల్ఈడీ స్క్రీన్స్
- సమ్మిట్ వేదికకు 50 మీటర్ల ఇంటరాక్టివ్ టన్నెల్

02

## ప్రగతి పథంలో భారత్

- లీటర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ పాల్గొన్నారు
- ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు
- దేశాన్ని బానిస మనస్తత్వం విముక్తం చేయాలి
- దేశ ఆర్థిక వృద్ధిని హిందూ వృద్ధి రేటుగా అభివర్ణించారు
- భారత్ అధిక వృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు
- ఆత్మవిశ్వాసం లేకుండా ఏ దేశం ముందుకు సాగదు
- ప్రపంచం ఆర్థికంగా ఎన్నో ఎత్తుపల్లాలను చూస్తోంది



**విశాలభారతి, నేషనల్:**

రానున్న పదేళ్ల దేశాన్ని బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా విముక్తం చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని "హిందూ వృద్ధి రేటు"గా అభివర్ణించి, మన నాగరికతను కించపరచడానికి ప్రయత్నించిన వారిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం ఓ ప్రముఖ సంస్థ నిర్వహించిన లీటర్‌షిప్ సమ్మిట్‌లో ప్రసగించిన ఆయన, ప్రపంచం మొత్తం అనిశ్చితులతో నిండిన తరుణంలో భారత్ ఆత్మవిశ్వాసంతో కళకళలాడుతోందని అన్నారు. ప్రపంచం మొత్తం ఆర్థిక మందగమనంలో

మిగతా 2లో..




## ముమ్మరంగా 'పంచాయతీ' ప్రచారం

- పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి
- అభ్యర్థులు ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు
- ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు
- ప్రధాన పార్టీలు ప్రచారాలు ముమ్మరం చేశాయి
- గెలిపిస్తే అభివృద్ధి చేపడతామని వివరిస్తున్నారు
- జట్ల వారీగా ఒక్కో ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు

03




# ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం

## దేవనకొండ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు



- ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు
- కేసీఆర్‌కు మంచి రోజులు ఎలా వస్తాయని ప్రశ్నించారు
- అవకాశం వస్తే మునిగిపోయే రోజులు వస్తాయన్నారు
- కేసీఆర్ పరిస్థితి దయనీయంగా ఉందని ఎద్దేవా చేశారు
- ఎస్ఎల్‌బీసీలో 8 మంది చనిపోతే డ్యాన్స్‌లు చేశారని విమర్శించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేసీఆర్ కు మంచి రోజులు ఎలా వస్తాయని దేవనకొండలో సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఏకగ్రీవమైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో కేసీఆర్ సమావేశమైనప్పుడు మంచి రోజులు వస్తాయని చెప్పారు. ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వాటిపై రేవంత్ దేవనకొండ సభలో స్పందించారు. మంచి రోజులు కావు కానీ మీకు మళ్ళీ అవకాశం వస్తే మునిగిపోయే రోజులు వస్తాయన్నారు. కేసీఆర్ పరిస్థితి దయనీయంగా ఉంది, ఆయన ఒకప్పుడు బాగానే జీవించారు. ఒకప్పుడు కేసీఆర్ గేటు వద్ద ఉన్న హోం గార్డులు, ఎంపీలు మహమూద్ అలీ, ఈటల రాజేందర్ వంటి వారిని పంపించివేసిన తర్వాత ఆయన జాతకం తిరగబడిందన్నారు. రెండేళ్ల క్రితం ఓటునే ఆయుధంగా మార్చి పదేళ్లు తెలంగాణను పట్టి పీడించిన నాయకుల గడీలను ఓటు అనే ఆయుధంతో కుప్పకూల్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు.. ప్రజా పాలనతో సంక్షేమం, అభివృద్ధి ని రెండు కళ్లతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడు కోట్ల పది లక్షల మంది తెలంగాణ ప్రజలు సన్న బియ్యంతో బువ్వ తింటున్నారు.. దేశంలో నరేంద్ర మోదీ పాలిత గుజరాత్‌తో సహా బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం ఇవ్వడం లేదు.. తెలంగాణ లోనే సన్న బియ్యం ఇస్తు దేశానికి ఆదర్శంగా నిలబడ్డామన్నారు. తెలంగాణ వస్తే డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఒకాయన నమ్మబలికాడు..

మిగతా 2లో..

## ఏం చేశారని ఈ విజయోత్సవాలు రేవంత్

- సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు
- ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకని ప్రశ్నించారు
- ప్రజాతీర్పును వంచించినందుకు జరుపుతున్నారా?
- కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా
- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు



03

## కనకపు సింహాసనం మీద శునకం

- రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం
- తాజాగా హరీష్ రావు సీఎం రేవంత్‌పై ఆరోపణలు చేశారు
- విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతున్నారు
- 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారంటూ విమర్శలు
- బీఆర్ఎస్ మీద పడి ఏడ్వడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదు

02




## దండగమారి ఇండిగో

- ఇండిగో విమాన సేవలకు వరుసగా ఐదోరోజూ అంతరాయం
- శనివారం 400కు పైగా విమానాలు రద్దు అయ్యాయి
- పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు
- విమానాశ్రయంలో ప్రయాణికులు క్యూ లైన్లలో బారులు

03



## తెలంగాణలో కోల్డ్ వేవ్

- రాష్ట్రానికి వాతావరణ శాఖ హెచ్చరిక జారీ
- చలి రోజురోజుకు తీవ్రమవుతోందని వెల్లడి
- నేటి నుంచి నుంచి 17 వరకు చలి అధికం
- సింగిల్ డిజిట్‌లో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- దక్షిణ తెలంగాణలోనూ అధికంగా చలి ప్రభావం
- హైదరాబాదులో 5 నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- న్యూమోనియో పేషెంట్లు అత్యంత అలర్ట్‌గా ఉండాలి


02

## పోరాటానికి సిద్ధం

- కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కేటీఆర్ మాట్లాడారు
- కాంగ్రెస్, బీజేపీ కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నాయి
- కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ప్రకటించారు
- కేసీఆర్ పేదవారి సంక్షేమాన్ని ఎన్నడూ విస్మరించలేదు
- ఏకాచత్రాధిపత్యంతో ఇండిగో విమానయాన సంస్థలో అనర్థాలు
- ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయి
- శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని తెలిపారు

02






07

# ప్రగతి పథంలో భారత్

(మొదటిపేజీ తరువాయి)

ఉంటే, భారత్ అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం మోడల్‌లో దూసుకుపోతోందని అన్నారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఏ దేశం కూడా ముందుకు సాగదని, అందుకే భారత్ ప్రతి రంగంలో వలసవాద మనస్తత్వాన్ని విడిచిపెట్టి, గర్వంతో సరికొత్త విజయాలను లక్ష్యంగా చేసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. "వలసవాద మనస్తత్వం భారత్ తన లక్ష్యాలు సాధించకుండా ప్రధాన అడ్డంకిగా మారింది. అందుకే నేటి భారతదేశం ఈ మనస్తత్వం నుంచి విముక్తి పొందడానికి కృషి చేస్తోంది. అయితే ఈ వలసవాద మనస్తత్వం ఎంత దారుణంగా ఉందంటే, నేడు ప్రపంచవ్యాప్తంగా చాలా మంది భారత్‌ను ప్రపంచాభివృద్ధికి ఇంజిన్‌గా అభివర్ణిస్తున్నా, ఈ ఘనత గురించి గర్వంగా మాట్లాడేవారు చాలా తక్కువగా ఉన్నారని" ప్రధాని అన్నారు. మీరు ఎవరైనా ఎప్పుడైనా హిందూ వృద్ధి రేటు అని అన్నారా? భారత్ 2 లేదా 3 శాంత వృద్ధి రేటును అందుకోవడానికి కూడా కష్టపడుతున్న సమయంలో కొందరు ఆ పదాన్ని ఉపయోగించారు. తద్వారా మొత్తం భారత సమాజాన్ని పేదరికానికి పర్యాయ పదంగా మార్చారు. ఈ విధంగా భారత నెమ్మదిగా వృద్ధి చెందడానికి హిందూ నాగరికతే కారణమనే సందేశాన్ని ఉద్దేశపూర్వకంగా బలంగా చెప్పారు" అని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. "భారత్‌లో మానసిక బానిసత్వానికి బీజాలు వేసిన మెకాలే విధానానికి 2035 నాటికి 200 ఏళ్లు పూర్తి అవుతాయి. అంటే మనకు మరో 10 ఏళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.



ఈ 10 పదేళ్లలోనే మనమందరం కలిసి మన దేశాన్ని ఈ బానిస మనస్తత్వం నుంచి విముక్తం చేయాలి" అని మోదీ అన్నారు.

ఈ సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా మందగమనం నెలకొన్న వేళ భారతదేశం ఆర్థికాభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన 8.2శాతం వృద్ధి ప్రపంచానికి మనమే చోదక శక్తి అని నిరూపిస్తోందన్నారు. "ఈ 21వ శతాబ్దంలో 4వ వంతు ఇప్పటికే గడిచిపోయింది. ప్రపంచం ఆర్థికంగా ఎన్నో ఎత్తుపల్లాలను చూస్తోంది. ముఖ్యంగా ఆర్థికంగా, సాంకేతికంగా ఎన్నో అవాంతరాలు ఎదుర్కొంటూ ఉంది. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు సవాళ్లు విసురుతున్నాయి. ఇలా పలు రూపాల్లో ఈ ప్రపంచం తీవ్ర అనిశ్చితులను ఎదుర్కొంటోంది" అని మోదీ పేర్కొన్నారు. అయితే ఈ విధంగా ప్రపంచమంతా మందగమనం గురించి మాట్లాడుతుంటే, భారత్ మాత్రం వృద్ధిలో మనం కొత్త అధ్యాయాలు లిఖిస్తోందని ఆయన అన్నారు. ప్రపంచమంతా అపనమ్మకంతో నిండిపోతున్నప్పుడు, ఇండియా నమ్మకానికి మూల స్తంభంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచం చీలిపోతూ విచ్ఛిన్నమవుతుంటే భారత్ ఐక్యతకు వారధిగా నిలుస్తోందని అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత జీడీపీ 8.2 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం నంబర్ మాత్రమే కాదని, మన దేశ బలమైన స్థూల ఆర్థిక వ్యవస్థకు సూచిక అని పేర్కొన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ ప్రబల చోదక శక్తి అనే సందేశాన్ని తీసుకెళ్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3శాతం, జీ7 ఆర్థిక వ్యవస్థలు 1.5శాతం చొప్పున సగటు వృద్ధిని నమోదు చేస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం మోడల్‌లో భారత్ తనదైన రీతిలో దూసుకెళుతోందని మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు అధిక ద్రవ్యోల్బణం గురించి ఆందోళన చెందిన వారే, ఇప్పుడు తక్కువ ద్రవ్యోల్బణం ఉందని చెబుతున్నారని ఆయన అన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో తమ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగానే ఈ విజయం సాధ్యమైందని మోదీ చెప్పారు.

# కనకపు సింహాసనం మీద శునకం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం పీక్స్ కు చేరింది. ముఖ్యంగా ఎక్కడ చాన్స్ దొరికిన నేతలు ఒకరిపై మరొకరు మాటల తూటాలు వేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇటీవల ఆదిలాబాద్‌లో కేసీఆర్ పై, గత ప్రభుత్వం పాలనపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా.. కౌంటర్ లు ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయని పనులు చేసినట్లు అయిపోవంటూ హరీష్‌రావు ఏకీపారేశారు. ప్రజలకు అమలుకు సాధ్యంకానీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అదే విధంగా.. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదు, మార్చుకోలేదంటూ సీఎం రేవంత్ పై ఖతర్నాక్ పంచ్ లు వేశారు.

రెండేళ్లుగా కేసీఆర్ గారి మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమి లేదంటూ ఏకీపారేశారు. తెలంగాన ప్రజలకు అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవన్నారు. గత పాలనలో కేసీఆర్ గారు అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో కూడా మరిచిపోరన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు



ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా.. అంటూ ఏకీపారేశారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా.. అంటూ రేవంత్ పై ప్రశ్నల వర్షం కురిపించారు.

నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టి.. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు?.. అంటూ పలు విషయాలపై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసిందని హరీష్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం వల్ల, ఈరోజు ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడిందన్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను కాంగ్రెస్ బలి తీసుకుందాన్నారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందంటూ పంచ్ లు వేశారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నాడంటూ మండిపడ్డారు. కనీసం ఎస్ ఎల్ బీ సీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ దంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవంటూ ఎద్దేవా చేశారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ .. ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి.. భ్రమల నుంచి బయటికి రావాలని, నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారంటూ ఫైర్ అయ్యారు. అదే విధంగా చేతగాని కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నారని హరీష్ రావు ఆరోపణలు గుప్పించారు.

# తెలంగాణలో కోల్డ్ వేవ్

విశాలభారతి, నేషనల్:

తెలంగాణలో చలి రోజురోజుకు తీవ్రమవుతోంది. చలికాలం ప్రారంభమై చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటివరకు తీవ్రమైన చలి అనిపించలేదు. ఇటీవల దిత్వా తుఫాను ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చల్లటి వాతావరణం ఏర్పడింది. అలాగే తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షం పడడంతో చలి మరింత పెరిగినట్లు తెలుస్తోంది. అయితే డిసెంబర్ 8 నుంచి 17వ తేదీ వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ పది రోజులపాటు సింగిల్ డిజిట్ లో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంటున్నారు. తెలంగాణలోని మారుమూల గ్రామాలతో పాటు పట్టణ, నగరాల్లో కూడా ఉష్ణోగ్రతలు పడిపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. దీంతో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. గతంలో ఎక్కువగా ఉత్తర తెలంగాణలోని తల్లి తీవ్రత ఉండేది. కానీ ఇప్పుడు దక్షిణ తెలంగాణలోనూ చలి ప్రభావం పెరుగుతోంది. హైదరాబాదులోనూ తాజాగా 5 నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో వణుకుతున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, మొహినాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం విశేషం. అయితే ఈ ప్రాంతాల్లో రాత్రి సమయంలోనే ఈ ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. అటు ఉత్తర తెలంగాణలోని కొమరం భీం ఆసిఫాబాద్ లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కరీంనగర్, పెద్దపల్లి ప్రాంతాల్లో 13 నుంచి 14 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే పది రోజుల పాటు తీవ్రమైన చలి ఉండి.. ఆ తర్వాత పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంటున్నారు. చలి తీవ్రత కారణంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. మీరు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అంటున్నారు. ఒకవేళ అత్యవసరం అయితే రక్షణ చర్యలు ఏర్పాటు చేసుకోవాలని అంటున్నారు. మిగతావారు సైతం చలి నుంచి కాపాడుకునేందుకు రక్షణ కవచాలు ఏర్పాటు చేసుకోవాలని అంటున్నారు. ఇప్పటికే చలి కారణంగా గ్రామాల్లో రాత్రి సమయంలో ఎవరు బయటకు రావడం లేదు. అయితే పట్టణ ప్రాంతాల్లో మాత్రం కాస్త ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉండడంతో ఉపశమనం కలుగుతుంది. కానీ ఇక్కడ కూడా రాత్రి సమయంలో గజగజ వణికే చలి ఉంటుంది. ఉదయం సమయంలో పనులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు ఇప్పటికే తల్లి తీవ్రతతో అనారోగ్యాల బారిన పడ్డారు. మరికొందరికి ఫ్లూ, జలుబు వంటి సమస్యలతో సతమతమవుతున్నారు.

అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి, గాలి పీడనంతో పాటు వేగం పెరుగుదలను కోల్డ్ వేవ్‌గా పరిగణిస్తారని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉదయం, సాయంత్రం వేళల్లో మంచు ప్రాంతాల్లో ఉన్నట్లే వాతావరణం కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. చల్ల గాలులకు సీజనల్ ఫ్లూ వ్యాప్తి చెందే అవకాశం ఉన్నది. అంతేగాక హైపోథెర్మియాతో పాటు చర్మం లోపలి కణజాలం గడ్డకట్టి గాయాలు కావడం, పెర్నియో, ఇమ్మర్షన్ వంటి వ్యాధులు వచ్చే ఛాన్స్ కూడా ఉన్నది. ఆస్తమాతో పాటు దీర్ఘకాలిక ఊపిరి తిత్తుల వ్యాధులు తీవ్రమయ్యే అవకాశం ఉన్నది. తద్వారా ఇమ్యూనిటీ పవర్ తగ్గిపోయే ప్రమాదం ఉన్నది. దీంతోనే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని పబ్లిక్ హెల్త్ ప్రత్యేక ప్రకటనను విడుదల చేసింది. చల్లని వాతావరణం శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. దీని వలన శ్వాస సంబంధిత వ్యాధులు ప్రమాదాన్ని సూచిస్తాయి. ఈ నేపథ్యంలోనే ఊపిరి తిత్తులు పనితీరును మెరుగు పరచుకునేందుకు వైద్యుని సలహాలు మేరకు వ్యాయామాలు చేయాల్సిన అవసరం ఉన్నది. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు వారం లోపు తగ్గకుంటే తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాల్సిందే. న్యూమోనియా పేషెంట్లు అత్యంత అలర్ట్‌గా ఉండాలి.

# కళ్లుచెదిరేలా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

- అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సమ్మిట్
- అత్యాధునికంగా ముస్తాబవుతున్న తెలంగాణ ఎట్రాక్షన్స్
- చార్మినార్, సెక్రటేరియట్ వద్ద 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్
- హుస్సేన్ సాగర్‌లో స్పెషల్‌గా వాటర్ థీమ్
- ఎయిర్ పోర్టు నుంచి వేదికదాకా భారీ ఎల్ఈడీ స్క్రీన్స్
- సమ్మిట్ వేదికకు 50 మీటర్ల ఇంటరాక్టివ్ టన్నెల్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఈనెల 8వ తేదీ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పూర్తిగా ఆర్థిక సదస్సు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాబోయే 20 ఏళ్లలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి, అభివృద్ధి ప్రణాళికలను ప్రతిబింబించే 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో శుక్రవారం సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, వరుసగా రెండు రోజుల కార్యక్రమాల గురించి సీఎంకు అధికారులు వివరించారు. విజన్ డాక్యుమెంట్‌కు తుదిరూపు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. భవిష్యత్తు వృద్ధి ప్రణాళికలను ప్రాధాన్యంగా చేర్చాలని, ఈ పత్రాన్ని ప్రజలకు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఈ గ్లోబల్ సమ్మిట్ విజయాన్ని ప్రదర్శించాలనే తన ఆలోచనను సీఎం వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి శనివారం గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ వివరాలను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దు నేపథ్యంలో, హైదరాబాద్‌కు వచ్చే, వెళ్లే విమాన




సౌకర్యాలపై ఎటువంటి ఇబ్బందులు రాకుండా పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' అజెండా ఖరారైంది. ఈ అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు తరలి వస్తారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. సదస్సు రెండో రోజు సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, గుత్తా జ్వాల పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గునీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ ను అందంగా ముస్తాబు చేసేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ హంగులు ఓ వైపు, తెలంగాణ ప్రత్యేక ఎట్రాక్షన్స్ మేళవింపుతో మరో వైపు జరుగుతున్న ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమ్మిట్ వేదిక.. ఇలా అన్ని చోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు , ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టించనున్నారు. చార్మినార్ తో పాటు కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి నగరానికి వచ్చే జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చూపించనున్నారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ తో రాష్ట్ర అభివృద్ధి తీరును, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించడానికి ప్రణాళిక రూపొందించారు. రైజింగ్ తెలంగాణ 2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి. దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్ తో అద్భుతంగా ప్రదర్శించనున్నారు.

హుస్సేన్ సాగర్ లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత-రైతు ప్రధాన కార్యక్రమాలు, మూడు ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం లాంటి ముఖ్య అంశాలను చూపించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి సమ్మిట్ వేదిక వరకు వెళ్లే అప్రోచ్ రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్క్రీన్ల మీద భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి.. ఎంత దూరం.. వంటి వివరాలు పొందుపరుస్తారు. నగర వ్యాప్తంగా గ్లోబల్ సమ్మిట్ లోగోతో తయారు చేయించిన 1500 రంగురంగుల జెండాలతో వేడుక వైభవాన్ని చాటనున్నారు. సమ్మిట్ వేదిక వద్ద లోపలికి వెళ్లే మార్గం మొత్తం ఆధునిక త్రీడీ ఎనీమార్ఫిక్ డిజైన్లు రూపొందిస్తున్నారు. 50 మీటర్ల పొడవుతో డిజిటల్ టన్నెల్ ను ఇంటరాక్టివ్ డిస్ ప్లే రూపంలో ఏర్పాటు చేసి, మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు పురోగతిని విజువల్స్ ద్వారా చూపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో పది వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమ్మిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. అక్కడున్న వలంటీర్లు ప్రజలకు సమ్మిట్ డైలీ షెడ్యూల్ ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి లో తెలంగాణ అందరి దృష్టిని ఆకర్శించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగపడుతుందన్నారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు భట్టి. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు.

డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు భట్టి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని చెప్పారు భట్టి. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# 'ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం'

(మొదటిపేజీ తరువాయి)

డబుల్ బెడ్రూం ఇచ్చిన ఊరిలో మీరు ఓటు అడగాలి, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఊర్లో మేం ఓటు అడుగుతామని ఎన్నికల సమయంలో సవాల్ విసిరామన్నారు.కానీ వారు ముందుకు రాలేదననారు. 2000 కోట్లు ఖర్చు పెట్టి పదెకరాలలో 150 గదుల గడీని నిర్మించుకున్నాడు.. మేము ప్రతి నియోజకవర్గంలో 3,500 చొప్పున 22 వేల కోట్లతో రాష్ట్రం లో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పదేళ్లు అధికారంలో ఉండి ఉంటే 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే వాళ్లం.. చెంచులు,గిరిజనుల ఉన్న ప్రాంతంలో అదనంగా 25 వేల ఇళ్లు ఇచ్చాం.. ఆదివాసీ,లంబాడీలు, గిరిజనులది ఈ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు.. రైతు బంధు రాదని కేసీఆర్ అన్నాడు.. ఉచిత కరెంటు పేటెంట్ రైట్ కాంగ్రెస్ పార్టీదన్నారు.

ఇద్దరు సర్పంచ్ లు, నలుగురు వార్డు మెంబర్ల ను కూర్చోబెట్టుకుని కేసీఆర్ మాట్లాడుతున్నారు.. మంచి రోజులు వస్తాయని కేసీఆర్ చెప్తున్నాడు.. కేసీఆర్ కు అవకాశం వస్తే ముంచే రోజులు వస్తాయన్నారు. కొడుకు, బిడ్డ, అల్లుడు తెలంగాణ ను నాలుగు వైపుల నుంచి పీక్కు తిన్నారు.. 8 లక్షల కోట్ల అప్పు చేసినా కేసీఆర్ ఆశ తీరలేదా..అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అధికారం పోయింది,పార్లమెంటు లో గుండు సున్నా వచ్చింది, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు దొరకలేదు..జూబ్లీహిల్స్ లో రెఫరెండం అంటే బోరబండ దగ్గర బీఆర్ఎస్ ను బండకేసి కొట్టారన్నారు. కేసీఆర్ ...నీ కొడుకే నీకు గుది బండ.. అని తీవ్రంగా కౌంటర్ ఇచ్చారు.



ఎస్ఎల్ బీసీలో ప్రమాదవశాత్తు 8 మంది చనిపోతే మామ అల్లుళ్లు పైశాచిక ఆనందంతో డ్యాన్స్ లు చేశారు... కేసీఆర్ , ఆయన అల్లుడు నాగార్జున సాగర్ , శ్రీశైలంలో బండ కట్టుకుని దూకినా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తామన్నారు. దేవరకొండలో జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాలకు 6 కోట్ల నిధులు ఇస్తామని.. వెంకటేశ్వరస్వామి టెంపుల్‌ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. రాబోయే 10 యేళ్లు అధికారంలో ఉంటాం.. అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ను మంచి వాళ్లను ఎన్నుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో రెఫరెండం అంటే బోరబండ దగ్గర బీఆర్ఎస్ ను బండకేసి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్.. నీ కొడుకే నీకు గుది బండ. కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయి. తెలంగాణలో రెండేళ్లలో 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎస్ ఎల్ బీసీ కోసం నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు




అనేక పోరాటాలు చేశారు. కేసీఆర్ , ఆయన అల్లుడు నాగార్జున సాగర్ , శ్రీశైలంలో బండ కట్టుకుని దూకినా ఎస్ఎల్ బీసీ ని పూర్తి చేస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# పోరాటానికి సిద్ధం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందే.. తిప్పికొట్టాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీ రామారావు తెలిపారు. కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా భారీ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ కలిసి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటాయని మండిపడ్డారు. కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. 'పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల కన్నా ఈ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారు. అలాగే అత్యంత పేదరికం ఉంది. ప్రపంచమే కుగ్రామం అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలలో భాగంగా కొత్త సంస్కరణలు తీసుకువస్తే భారతదేశంలో కష్టమని మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'ఈ దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కేసీఆర్ పేదవారి సంక్షేమాన్ని ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారు. ప్రతిపక్షంలో ఉండగా చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారు. కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరఫున సాయం చేశారు' అని కేటీఆర్ గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పరంగా సాయం చేశారని చెప్పారు. 'నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేది. ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ. అయితే, చైనాది 60 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించింది. అలాంటి వాటిపై ఈ దేశంలో చర్చ జరగదు' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'అన్నింటికీ మందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే. లోక్‌సభలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయి' అని తెలిపారు.

'ఏకాచత్రాధిపత్యంతో ఎలాంటి అనర్థం జరుగుతుందో ఇండిగో విమానయాన సంస్థతో ప్రయాణికులకు 5 రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయి. కేంద్ర ప్రభుత్వం పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడంతో ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయి. శ్రమదోపిడీ వల్లే ఇదంతా



జరిగింది' అని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. 'ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదు. కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడంతో ఎయిర్‌పోర్టులు బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లుగా మారాయి. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగోతో జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుంది. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఏ కార్మిక సంఘంతో కలిసి బీఆర్‌టీయూ (బీఆర్‌టీయూ) పనిచేసినా అభ్యంతరం లేదు' అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఇప్పుడు ఏ ఎన్నికలు లేవు, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని చెప్పారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందని రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. ఢిల్లీలో సోనియా గాంధీ వ్యతిరేకించిన బిల్లును.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఎలా అమలు చేస్తాడని ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని ప్రకటించారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని కార్యాచరణ ప్రకటించారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

# ముమ్మరంగా 'పంచాయతీ' ప్రచారం

- పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి
- అభ్యర్థులు ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు
- ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు
- ప్రధాన పార్టీలు ప్రచారాలు ముమ్మరం చేశాయి
- గెలిపిస్తే అభివృద్ధి చేపడతామని వివరిస్తున్నారు
- జట్ల వారీగా ఒక్కో ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సర్పంచ్ అభ్యర్థులు పూర్తిగా ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు తమ మద్దతుదారుల తరుపున ప్రచారాలను ముమ్మరం చేశాయి. జిల్లా వ్యాప్తంగా అభ్యర్థులు నిత్యం ప్రజల మధ్యనే గడుపుతూ వారి మద్దతు కోసం ప్రయత్నిస్తున్నా రు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తమను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఓటర్లకు వివరిస్తున్నారు. మైకులతో ప్రచారం నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లను చేసుకుంటున్నారు. గ్రామాల్లో జట్ల వారీగా నాయకులు, కార్యకర్తలు ఒక్కో ప్రాంతాన్ని ఎంచుకుంటూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వివిధ పార్టీల మద్దతున్న అ భ్యర్థులు పోటీ పడుతున్నారు. ఒకరికి మించి మరొకరు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలతో 16 గంటల పాటు ప్రజల మధ్య గడుపుతున్నారు. ఉదయం 6 గంటలకే ప్రజల్లోకి వెళుతున్న నాయకులు రాత్రి పదింటికి గాని ఇళ్లు చేరడం లేదు. పంచాయతీ ఎన్నికలు ఈ నెల 11,14,17 తేదీల్లో మూడు విడుతలుగా ఉన్నాయి. మొదటి విడుత ప్రచారానికి మ రో మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థులు ప్రచార హోరు పెంచారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కష్టపడుతూనే ఉన్నారు. అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు ప్రజలతోనే కానిస్తున్నారు. ప్రధాన పార్టీల మద్దతున్న అభ్యర్థుల నడుమ విపరీతమైన పోటీ ఉన్న కారణంగా గెలుపే లక్ష్యంగా ఎవరికి వారే ముమ్మర పోరాటం చేస్తున్నారు.

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు వారి కుటుంభాల సమేతంగా పాల్గొంటూ బిజీబిజీగా గడుపు తున్నారు. ఇంటిల్లిపాది తలో దారిలో ఇంటింటికీ వెళు తూ ఓటర్లతో మిలాఖత్ అవుతున్నారు. ప్రధాన పార్టీల నేతల కుటుంబ సభ్యులను ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని ప్రత్యేకంగా రప్పించుకొని మరీ ప్రచారంలో పాల్గొంటున్నారు. మంచిర్యాలలో నియోజక వర్గంలోని మొదటి విడుత ఎన్నికలు జరుగుతున్న హాజీ పూర్, లక్షెట్టిపేట, దండేపల్లిలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ గ్రామాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అలాగే చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాల్లోనూ అక్కడి ఎమ్మెల్యేలు గడ్డం వివేకానంద (మంత్రి), గడ్డం వినోద్‌ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఆ పార్టీ శ్రేణులు ప్రచారం కోసం గ్రామాలబాట పడుతున్నారు. అలాగే మూడు నియో జక వర్గాల పరిధిలో బీఆర్ఎస్, బీజేపీలు మద్దతిస్తున్న అభ్యర్థుల తరుపున ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

పంచాయతీ ఎన్నికల్లో గ్రామాన్ని అన్ని విధాలా అ భివృద్ధి చేయగలిగే వారినే సర్పంచ్‌గా ఎన్నుకోవాలనే పట్టుదలతో ఓటర్లు ఉన్నారు. పంచాయతీ ఎన్నికల్లో నేరుగా పార్టీల ప్రమేయం లేకపోవడం, స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఉండటంతో ఓటర్లు ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ అభ్యర్థుల పూర్వపు చరిత్ర, స్థానిక సమస్యలపై పూర్తిస్థాయిలో అ వగాహన కలిగి ఉండి, అభివృద్ధి చేయాలనే ధృడ సం కల్పం ఉన్న వారికే ప్రాధాన్యం ఇచ్చేందుకు ఓటర్లు సి ద్ధపడుతున్నారు. మరోవైపు మొదటి రెండు విడతల్లో ఏ కగ్రీవం అయిన పంచాయతీల్లోనూ అభ్యర్థుల సామ ర్థ్యానికే పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. గ్రామాల్లోనూ విద్యావంతులైన యువత అధికంగా ఉండటంతో తమ గ్రామాలను అభివృద్ధి పయనంలో నడిపించేందుకు సరి యైన అభ్యర్థినే సర్పంచ్‌గా ఎన్నుకోవాలనే నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది.



## అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

**గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శనివారం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది .తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని చెప్పారు.

# దండగమారి ఇండిగో

- ఇండిగో విమాన సేవలకు వరుసగా ఐదోరోజూ అంతరాయం
- శనివారం 400కు పైగా విమానాలు రద్దు అయ్యాయి
- పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు
- విమానాశ్రయంలో ప్రయాణికులు క్యూ లైన్లలో బారులు
- విమాన సర్వీసుల రద్దుపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలు
- వీక్లీ విశ్రాంతి నిబంధనను పక్కన పెడుతున్నట్లు తెలిపింది
- తాత్కాలికంగా ఉపసంహరిస్తున్నట్లు డీజీసీఏ వెల్లడి




**విశాలభారత, నేషనల్:**

దేశీయ అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో విమాన సేవలకు వరుసగా ఐదోరోజూ అంతరాయం కలిగింది. శనివారం వందలాది ఇండిగో విమానాలు రద్దయినట్టు ఆ సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది. 400కు పైగా విమానాలు రద్దు అయ్యాయి. అందులో ముంబయి విమానాశ్రయంలో 109 , దిల్లీలో 106 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం కారణంగా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు క్యూలైన్లలో బారులు తీరారు. ఇండిగో సేవల అంతరాయం నేపథ్యంలో కొందరు ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఎయిర్ లైన్స్‌లో గమ్యస్థానాలకు వెళ్తున్నారు.

ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది. ఇండిగో విమాన సర్వీసుల రద్దుపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై తక్షణమే విచారణ జరపాలని పిటిషనర్ కోరారు. స్టేటస్ రిపోర్ట్ సమర్పించేలా పౌరవిమానయాన మంత్రిత్వశాఖ, డీజీసీఏను ఆదేశించాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను సుప్రీం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే శాఖ కూడా రంగంలోకి దిగింది. సాధ్యమైనంత త్వరగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు 37 రైళ్లకు 116 బోగీలను జోడించింది. మరోవైపు సర్వీసుల పునరుద్ధరణ జరుగుతోందని దిల్లీ ఎయిర్‌పోర్టు ప్రకటన విడుదల చేసింది. అయితే కొన్ని సరీసులపై ప్రభావం కొనసాగుతోందని వెల్లడించింది.

ప్రస్తుతం ఉన్న పరిస్థితిని సాధారమ స్థితికి తీసుకురావడమే తమ తక్షణ కర్తవ్యమని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఎఫ్‌డీటీఎల్) నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధరిస్తామని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటుచేశామని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ఇండిగో విమానాల కారణంగా ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. విమానాలు రద్దు కావడంతో విమానాశ్రయంలోనే గంటల తరబడి వేచి ఉంటున్నారు. విమానాల ఆలస్యం కారణంగా అహ్మదాబాద్ విమానాశ్రయంలో గత రెండు రోజులుగా ఉన్నట్లు హుస్సేన్ అనే ప్రయాణికుడు తెలిపాడు. ఉదయం నుంచి విమానయాన సంస్థ స్పందించడం లేదని బెంగళూరు వెళ్లాల్సిన మరో ప్రయాణీకుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. రైలులో వెళ్తే ఆలస్యమవుతుందని అనుకున్న పనులు జరగవని వాపోతున్నారు.పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ఇటీవల జారీ చేసిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్) ఉత్తర్వులను తాత్కాలికంగా ఉపసంహరించుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించారు.ఎఫ్‌డీటీఎల్ ఉత్తర్వులపై డీజీసీఏ ప్రకటన విడుదల చేసింది. వీక్లీ విశ్రాంతి నిబంధనను పక్కన పెడుతున్నట్లు తెలిపింది. పైలట్లలో అలసట సమస్యను తగ్గించేందుకు, వారికి వారంలో విశ్రాంతి సమయాన్ని 36 గంటల నుంచి 48 గంటలకు పెంచుతూ ఇటీవల డీజీసీఏ నిబంధనలు తీసుకొచ్చింది.

**రిఫండ్ సెల్ లు ఏర్పాటు**

అలాగే ప్రయాణికుల నుంచి రీషెడ్యూలింగ్ ఛార్జీలు వసూలు చేయవద్దని విమానయాన సంస్థలకు సూచించారు. ఏదైనా సంస్థ నిబంధనలను పాటించకపోతే నియంత్రణ చర్యలు తీసుకుంటారని కేంద్ర మంత్రి హెచ్చరించారు. ప్రయాణికుల కోసం రిఫండ్ సెల్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. రిఫండ్ అమౌంట్ వీలైనంత తొందరగా చెల్లించేందుకు ఆటోమేటిక్ రిఫండ్లను సదుపాయం కల్పించాలని ఇండిగో సంస్థకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సూచించారు. 48 గంటల్లోపు ప్రయాణికుల లగేజీలను గుర్తించి, వారి ఇంటికి డెలివరీ చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

# ఏం చేశారని ఈ విజయోత్సవాలు రేవంత్

- సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు
- ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకని ప్రశ్నించారు
- ప్రజాతీర్పును వంచించినందుకు జరుపుతున్నారా?
- కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా
- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించినందుకు ఈ విజయోత్సవాలు జరుపుతున్నారా అని నిలదీశారు. ఇవాళ (శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా... మహిళలకు రూ. 2500 ఇవ్వనందుకా.. ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావించారు.

కొమురవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్‌ను సంక్రాంతి తర్వాత ప్రారంభిస్తామని ప్రకటించారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. కాగా, ఆఫ్రికా దేశంలోని మాలిలో కిడ్నాప్‌నకు గురైన తన కుమారుడును సురక్షితంగా తీసుకురావాలని కిషన్‌రెడ్డికి నల్లమాస ప్రవీణ్ గౌడ్ తండ్రి జంగయ్య వినతిపత్రం అందజేశారు. సురక్షితంగా తీసుకువచ్చేందుకు కేంద్రం తరపున అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు కిషన్‌రెడ్డి.

భూములు అమ్మకపోతే తెలంగాణ ప్రభుత్వానికి పూట గడవని పరిస్థితి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. హిల్ట్ పాలసీ పేరుతో మరో భూదందాకు తెరలేపారని, 9వేల ఎకరాలు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకపక్షంగా జీవో తీసుకొచ్చి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని.. కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ ఏర్పడినప్పుడు, మిగులు రాష్ట్రం.. నేడు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.10 లక్షల కోట్ల భారీ అప్పుల్లోకి కూరుకుపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా ఇబ్బంది పడుతోందని.. ఆర్థిక దుర్వినియోగాన్ని కప్పిపుచ్చడానికి, కాంగ్రెస్ ప్రభుత్వ భూములను విక్రయించడానికి ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కూడా విక్రయించడానికి ప్రయత్నించి. . సుప్రీంకోర్ట్‌లో మొట్టికాయలు తిన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ నెపంతో, సీఎం భూదందాకు తెరలేపారని, ఏకపక్షంగా జీవో తీసుకొచ్చి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. జీవో 27 ద్వారా, ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పారిశ్రామిక ఎస్టేట్‌లను వాణిజ్య రియల్ ఎస్టేట్ జోన్‌లుగా మార్చడానికి ప్రభుత్వం అనుమతిస్తోందని.. ఇది పరిశ్రమలను హైదరాబాద్ నుంచి బయటకు పంపించేలా చేస్తుందన్నారు.. రేవంత్ రెడ్డి చర్యలు ప్రజా సంక్షేమం కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ఎక్కువని స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు.

ఈ జీఓను కేవలం పెద్ద రియల్ ఎస్టేట్ లాబీలకు ప్రయోజనం చేకూర్చడానికే తీసుకువచ్చారని కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన ప్రతినిధులు, పరిశ్రమ కార్మికులు లేదా పారిశ్రామిక యజమానులతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. ఇంత సున్నితమైన విధానాన్ని ప్రవేశ పెట్టే ముందు, నిపుణుల కమిటీ ద్వారా వివరణాత్మక అధ్యయనం నిర్వహించి ఉండాలి. బదులుగా, ప్రభుత్వం మొదట ఈ విధానాన్ని జారీ చేసి, తరువాత వారంలోపు నివేదికను సమర్పించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు.

2014 నుండి కేసీఆర్ ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని.. నేడు, రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పరిశ్రమలపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికులకు ఏమి జరుగుతుందో ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించిందా? పరిశ్రమలు తరలించాల్సి వచ్చినప్పుడు, వారి భవిష్యత్తు ఏమవుతుంది? ఈ కుటుంబాలు ఎక్కడికి వెళ్లాలి? వారు ఎలా బ్రతుకుతారు? అని ప్రశ్నించారు. 2013లో, హైదరాబాద్ - దాని పరిసర ప్రాంతాల ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారని.. కానీ "సంరక్షణ మండలాలు" కిందకు వచ్చిన చాలా మంది రైతులకు ఇది శాపంగా మారిందని.. వారు తమ సొంత భూమిలో ఇళ్ళు నిర్మించుకోకుండా నిరోధించారన్నారు. సంవత్సరాలుగా, రైతులు జోనల్ పరిమితిపై సడలింపు కోసం విజ్ఞప్తి చేస్తున్నారు.. కానీ ఈ ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అయినప్పటికీ, సరైన సంప్రదింపులు లేకుండా, ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అపరిమిత మార్పిడి అధికారాన్ని అందిస్తోంది, రైతులను మోసం చేస్తోందని వివరించారు. 9వేల ఎకరాల్లో భారీ మల్టీప్లెక్స్‌లు.. వాణిజ్య సముదాయాలు వస్తే, ట్రాఫిక్ రద్దీ విస్ఫోటనం చెందుతుందన్నారు. వేల కార్లు రోడ్డెక్కితే ట్రాఫిక్ పరిస్థితి ఏంటి? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ట్రాఫిక్ గందరగోళం కారణంగా బెంగళూరు ఇప్పటికే పరిశ్రమలను కోల్పోయిందని.. హైదరాబాద్ కూడా అదే మార్గంలో ప్రయాణించాలని ప్రభుత్వం కోరుకుంటుందా అని ప్రశ్నించారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు

- మాక్లూర్ మండల జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షుడు దమ్మాయి రమేష్
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించారు

**నిజామాబాద్, విశాలభారతి:**

అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహినవర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు, విశ్వ మేధావి డా బి ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు సందర్భంగా,అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పంచాశీల తో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాక్లూర్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు. దమ్మాయి రమేష్ మాట్లాడుతూ కుల నిర్మూలన కొరకు ఎస్సీ ఎస్టీ అనగారిన కులాలకు సామాజిక ఆర్థిక సమానత్వం కొరకు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దమ్మాయి.. చిరంజీవి. ఉపాధ్యక్షుడు దేవన్న కోశాధికారి. ముత్తన్న ముబారక్ నగర్ గ్రామ కమిటీ గంగాధర్ గౌతం మల్లేష్ బిజెపి నాయకులు ఆనంద్ సందీప్ అంబేద్కర్ సంఘం సభ్యులు నాగభూషణం అజయ్ రాజా రామ్ కమీషనర్ కృష్ణ జాదవ్, బోధన్ పట్టణ సి ఐ వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ అనాంపల్లి ఎల్లయ్య,, ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి, సలహాదారులు కొండ్రా వెంకట్, మాజీ ఎంపీపీ గంగశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ శరత్ రెడ్డి, దాము,సామజిక కార్యకర్త పద్మసింగ్, దళిత నాయకులు విద్యాసాగర్,లింబూరి లక్సమాన్, కృష్ణ, సుభాష్, మోచి శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:**

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారి మార్గదర్శకత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ గారి ఆధ్వర్యంలో నాయకులు భారతరత్న డా. బీఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నేత బోనగిరి యాకస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, గోలి కృష్ణారెడ్డి, జక్కుల గంగరాజు, నడిదే చల్మా రెడ్డి, బుర్ర ప్రభాకర్ రెడ్డి, రాజుల యాకన్న, రేగడి సోమన్న, నీలారపు మహేష్, నాతి పూర్ణచందర్, సురేష్, చింత ఉపేందర్, చింత సురేష్, మచ్చ సందీప్, చింత లక్ష్మణ్, మచ్చ చింతూ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని నాయకులు వ్యాఖ్యానించారు.

## అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



**తొర్రూర్, విశాలభారతి:**

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని జనతా పార్టీ తొర్రూర్ అర్బన్ మండల శాఖ తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ అన్నారు.ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహనికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది అని కొనియాడారు. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పలువురు వక్తలు కొనియాడారు. కులరహిత సమాజ స్థాపన కోసం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని గుర్తు చేశారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలహీనవర్గాల్లో భాగమైన బీసీ కులాలను రిజర్వేషన్ పేరుతో నయవంచన చేశాడు బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకోం ఖబర్దార్ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,మంగళపల్లి యాకన్న, మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,జలగం రవి గౌడ్,తూర్పాటి సాయి,ముఖేష్, విజయ్ కుమార్,గద్దల శేఖర్,ధరావత్ తేజస్,అర్బన్ మండల మహిళా అధ్యక్షురాలు 3 దూకుంట్ల విజయ, వెలగపూడి శోభ, శ్రీనివాస్ చారి,సర్వి వెంకటేష్, బీజేవైఎం నూకల్ నవీన్ యాదవ్,తూర్పాటి మోహిత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుమ్మడి నరసయ్య సినీ ప్రారంభోత్సవం

**పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకున్న రీల్ స్టార్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి**



**పాల్వంచ విశాలభారతి:** ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ గుమ్మడి నరసయ్య సినీ పూజా కార్యక్రమం హెచ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం చిత్ర కథానాయకుడు కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ మరియు గుమ్మడి నరసయ్యలు చేతుల మీదగా అంబేద్కర్ కు పూలమాల వేశారు. అనంతరం పట్టణ ప్రజల మధ్యలో భారీ ర్యాలీతో పెద్దమ్మ తల్లి గుడి చేరారు. నల్ల సురేష్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. హెచ్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుమ్మడి నరసయ్య సినీ పూజా కార్యక్రమంలో కథానాయకుడు శివరాజ్ కుమార్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్మాత నల్ల సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే, గుమ్మడి నరసయ్య, సంగీత దర్శకులు, సినీ ప్రముఖులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు నిర్మాత నల్ల సురేష్ రెడ్డి మాట్లాడుతూ మా బ్యానర్ పై నిర్మించబడుతున్న తొలి చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని, మంచి కథతో, గొప్ప నటీనటులతో గుమ్మడి నరసయ్య ప్రజల మనిషిగా, ఇప్పటికి ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటారని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. తొలి సన్నివేశంలో ముఖ్యఅతిథిగా కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ సతీమణి గీత క్లాప్ కొట్టగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. సినీ షూటింగ్ షెడ్యూలు త్వరలో ప్రకటిస్తామని పాల్వంచ కిన్నెరసాని, ములుగు పలు ప్రాంతాల్లో ప్రారంభం కానున్నదన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, గుమ్మడి నరసయ్య కుమార్తె, సిపిఐ జిల్లా అధ్యక్షులు సాబీర్పాషా, ఎన్ఎస్ఆర్ ఆర్గనైజర్స్ మరియు పాల్గొన్నారు వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సందుబట్ల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యుగేందర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని రాజేంద్ర నగర్ చౌరస్తాలో మరియు ఎస్సి, ఎస్టీ, బిసి చైతన్య వేదిక కమిటీహాల్ బాబురెడ్డి నగర్ లో విద్య సమానత్వం మరియు సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు, మరియు రాజ్యాంగ శిల్పి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రూప శిల్పి, అంటారని తనని నిర్మూలించి, అందరికీ విద్యా సమానత్వం మరియు సామాజిక న్యాయం ప్రజలందరికీ వర్తించేలా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** నాగోల్ ప్రాంతంలో వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. తన భార్య యాపల లహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాగోల్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మక్బూల్ జానీ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. నాగోల్ వెంకటరమణ కాలనీలో నివాసం ఉన్న యాపల నరేందర్ రెడ్డి (33), వృత్తి ఎలక్ట్రికల్ ఇంజనీర్, డిసెంబర్ 4న సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులు, పరిచయం ఉన్న వ్యక్తుల వద్ద వెతికినప్పటికీ ఎటువంటి సమాచారం లభించకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి వివరాలు ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు, ముదురు వర్ణం, మాట్లాడే భాషలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్. అదృశ్యమైన సమయంలో తెలుపునీలం రంగు టీషర్ట్, నీలం రంగు ట్రాక్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు చెప్పారు.ఫిర్యాదు మేరకు క్రైమ్ నం. 831/2025 కింద వ్యక్తి అదృశ్యంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్స్పెక్టర్ మహ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో బొంద పెట్టడం ఖాయం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింధం శ్రీకాంత్ యాదవ్**



**కూకట్ పల్లి, విశాలభారతి:** కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్య ఉద్యోగాలు రాజకీయాలు,కాంట్రాక్టులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజలను నట్టేట మోసం చేసిందని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ న్యాయవాది సింధం శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు.ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అమలులో ఉన్న 25% బదులుగా కేవలం 17శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం బీసీలపై కాంగ్రెస్ చేసిన ద్రోహమే ఇందుకు నిదర్శనమని ఆయన ఆయన విమర్శించారు. తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ యువతలో తీవ్ర నిరాశ నిస్పృహకు గురయ్యేలా చేశారన్నారు.ప్రజల భావోద్వేగాలను కించపరుస్తూ ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకత్వం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనలు వ్యవహారశైలి వల్ల తీవ్రమైన అసంతృప్తి వ్యాపించిందని, నల్గొండ జిల్లాలోని ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి స్పష్టమైన ఉదాహరణలని ఆయన అన్నారు.ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా సింధం హెచ్చరించారు.

# గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేస్తాం

**డిప్యూటీ కమిషనర్లు శరత్‌చంద్ర, టి.కృష్ణ మోహన్ రెడ్డిలు**

**గండిపేట్, విశాలభారతి:** నగరంలో జరిగే గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీర్, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు బీ.శరత్ చంద్ర, టి.కృష్ణమోహన్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకువేదిక ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ నెల 8, 9 వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ సమావేశ ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఈ మేరకు ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఐ జీ.వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి ఎవరు చేస్తారో మొండికుంట ఓటర్లకు తెలుసు

- ప్రజాసేవ ఎలా చేయాలో నా భర్త ఏనాడో చూపించాడు
- ప్రచారంలో దూసుకు వెళ్తున్న మర్రి సంధ్య
- ఓటర్ల నుండి ఆమెకు అందుతున్న దీవెనలు
- ఇక ఆమె విజయం నల్లేరు మీద నడకే అంటున్న మొండికుంట ఓటర్లు

**అశ్వాపురం, విశాలభారతి:**



నేను పాలకురాలిని కాదు మీ సేవకురాలని అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన మర్రి సంధ్య ఆమె భర్త మర్రి మల్లారెడ్డి పాలన స్ఫూర్తితో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ప్రజలకు ఎలాంటి పాలన కావాలో, వారితో ఎలా కలిసిపోయి అన్నదమ్ములు, అక్క చెల్లెలు లాగా బాంధవ్యాలు పెనవేసుకుపోవాలో తన భర్త నుండి నేర్చుకుని మొండికుంట ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని పొందేందుకు మీ ముందుకు వస్తున్నానని, మీ దీవెనలు నా భర్తకు చూపించిన విధంగానే తనకు కూడా ఉండాలని మొండికుంట ఓటర్లను ఆమె వేడుకుంటుంది. ఆ భద్రగిరి రామయ్యకు గోపన్న ఆలయం కడితే మొండికుంటలో ప్రజల సహకారం, దీవెనలతో, ఆర్థిక తోడ్పాటుతో ఆ సీతారాముల ఆలయాన్ని కట్టి మొండికుంటను మరో భద్రగిరిగా చేసింది మర్రి మల్లన్న అని, ఆ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు తమ కుంటే ప్రజలే నన్ను గుండెల్లో పెట్టుకొని విజయ తీరాలకు చేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తుంది. తన భర్త మల్లారెడ్డి గత పదేళ్ళ కాలంగా మొండికుంట అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టించి పనిచేసింది ఇక్కడ ప్రజానీకానికి తెలుసని, ఆయన నీతి నిజాయితే నా విజయానికి బాటలు వేస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మొండికుంట ప్రజలకు, ఓటర్ దేవుళ్ళకు, మా కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందని అరుణాన్ని మొండికుంటకు సర్పంచ్ గా ఎన్నికై గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తీర్చుకుంటానని ఆమె ప్రచారంలో ఓటర్లకు హామీ ఇస్తున్నారు.

**మల్లారెడ్డి పాలనలో మొండికుంట అభివృద్ధిలో పరుగులు**

గడచిన పదేళ్ల కాలంలో తన భర్త మర్రి మల్లారెడ్డి ఒక పర్యాయం నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడిగా రైతులకు అందించిన సేవలు హాలం పట్టుకున్న ప్రతి రైతన్నకు తెలుసన్నారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతుల కోసం మొండికుంటలో హంగు ఆర్భాటాలతో కూడిన సహకార సంఘం భవనం నిర్మాణంతో పాటు రైతుల కోసం మరెన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టింది తన భర్త అని గర్వంగా చెప్పుకున్నారు. రైతులు పండించిన ప్రతి గింజకు కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మకాలు చేపట్టి వారికి మెరుగైన సేవలు అందించిన విషయం రైతులకు తెలుసు అన్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్ బలపరిచిన మొండికుంట సర్పంచ్ అభ్యర్థిగా ప్రజా దీవెనలతో గెలుపొంది పంచాయతీలోని అన్ని గ్రామాలలో అభివృద్ధిని పరుగులు పెట్టేలా చేశారని మరలా, అదే స్ఫూర్తితో తన భర్త అడుగుజాడలలో నడిచేందుకు తాను ముందుకు వచ్చానని, ఓటర్లు తన అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరుకుంటున్నారు.

**మర్రి సంధ్య విజయం నల్లేరు మీద నడకే అంటున్న మొండికుంట ప్రజలు**

మొండికుంట సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలోకి దిగిన మర్రి సంధ్య మల్లారెడ్డి విజయం నల్లేరు మీద నలకేనని మొండికుంట ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. పార్టీలు ఎన్ని ఉన్నా అభ్యర్థులు ఎందరు వచ్చిన తమ ఓటు బాలు గుర్తుకే వెయ్యాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆమె విజయం సాధించేందుకు మొండికుంటలోని పలువురు మేధావి వర్గం పనిచేస్తుందనడంలో సందేహం లేదు. ఆ పార్టీలో తలపండిన కొల్లు మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, కాసరబాధ శ్రీనివాస్ తో పాటు ముఖ్యంగా మొండికుంట, మొండికుంట ఎస్టీ కాలనీ, బిజీ కొత్తూరు లోని యువకులంతా అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఆమె గెలుస్తుందని మొండికుంట ప్రజానీకానికి తెలిసినప్పటికీ అత్యధిక మెజార్టీతో గెలవాలన్నదే వారి లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇక ఓటర్లు కూడా సంధ్య గెలుపు సునాయాసమైనని చర్చించుకుంటున్నారు.

# హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం




- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- ఘనంగా 63వ హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:**

పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు .63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ గారు శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హోంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొన్న 06 హోమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.వరదలు సంభవించినపుడు,ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు.హోంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.త్వరలో పదవీ విరమణ పొందుతున్న 02 మంది హోంగార్డ్స్ ఆఫీసర్లకు, హోంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు.అదే విధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హోమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఆర్ఐ నరసింహారావు,ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఆర్ఐలు హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ,జిల్లా హోమ్ గార్డ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి




**తెలంగాణ ఎన్.జి.ఓ. యూనియన్, హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం**

**హైదరాబాద్, విశాలభారతి:**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ మార్గదర్శి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ , హైదరాబాద్ జిల్లా శాఖ డిసెంబర్ 6, 2025న ఘనంగా నివాళులు అర్పించింది. యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు శ్రీ విక్రమ్ అధ్యక్షత వహించగా, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ కార్యక్రమ సమన్వయం చేశారు. ముఖ్య అతిథిగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) హాజరయ్యారు. అంబేద్కర్ మహోన్నత పాత్రను స్మరించుకున్న ముఖ్య అతిథి ముఖ్య అతిథి డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ.. డా. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, ఆయన పోషించిన మహోన్నత పాత్రను గుర్తుచేసుకున్నారు. "డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక శకానికి నాంది పలికారు. ఆయన రాజ్యాంగాన్ని రచించడం ద్వారా దేశంలోని ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి, సమానత్వానికి పటిష్టమైన పునాది వేశారు," అని ఆయన కొనియాడారు. "పీడిత ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం పోరాడారు. 'మహాద్ సత్యాగ్రహం' నుండి మొదలుకుని, హిందూ కోడ్ బిల్లు వరకూ ఆయన చేసిన కృషి, సమాజంలో నెలకొన్న వివక్షను రూపుమాపడానికి, స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించడానికి దోహదపడింది. డా. అంబేద్కర్ కేవలం న్యాయవాది, రాజకీయ నాయకుడు కాదు, ఆయన ఒక విశ్వ మానవతావాది," అని డా. ముజీబ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా యూనియన్ అధ్యక్షుడు విక్రమ్ తమ ప్రసంగంలో, డా. అంబేద్కర్ జీవితం నుండి నేటి ఉద్యోగులు, యువత నేర్చుకోవాల్సిన ముఖ్య అంశాలను వివరించారు. "డా. అంబేద్కర్ ఆశయం విద్య, సంఘటన, పోరాటం. ఈ మూడింటిని మనం ఎప్పుడూ పాటించాలి," అని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ (ఉపాధ్యక్షులు) ఖాలెద్ అహ్మద్,శంకర్, కార్యవర్గ సభ్యులు మోఖీమ్ ఖురేషీ,క్లాస్ 4 సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు దాస్యా నాయక్,ఖదర్ బిన్ హసన్,ఈ.ఎన్.టి. హాస్పిటల్ ప్రతినిధి రాజు, ఐ.టి.ఐ. ప్రతినిధి సత్యనారాయణ, జిల్లా ఏ.పి.ఆర్.ఓ. ప్రతినిధి మహమ్మద్ వాహీద్, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డా. బి.ఆర్. అంబేద్కర్‌కి శ్రద్ధాంజలి ఘటించారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి

- నాణ్యమైన భోజనం అందించాలి
- మండల విద్యాధికారి అంజిలయ్య



**విశాలభారతి, మర్పల్లి:** ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి చదువుకోవాలని అప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి దోహదపడుతుందని మండల విద్యాధికారి y విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని పంచలింగాల్ ప్రాథమికోన్నత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పట్లూర్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం . మధ్యాహ్న భోజన నిర్వహణ, ఆన్లైన్ ఎంట్రీ గురించి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ప్రతిభను కనబరిచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్, విశాలభారతి:** మణికొండ పరిధిలో ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న వైన్ షాపు, హోటల్, బార్, రెస్టారెంట్ లపై చర్యలు తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. శనివారం మణికొండ పరిధిలోని సాయిరాంకాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, లాలమ్మ గార్డెన్స్ కూడలి సమీపంలో తరచూ ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న విషయంపై మండిపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో వైన్ షాపు, హోటల్, బార్ అండ్ రెస్టారెంట్ నెలకొన్న కారణంగా ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలో వాహనదారులు ఈ కూడలి గుండా ప్రయాణం చేస్తూ ఉంటారని, ఈ ప్రాంతంలో అంబులెన్స్ వాహనం లేక ఫైర్ ఇంజన్ వెళ్లాలంటే సాధ్య పడే విషయం కాదన్నారు. ఇంత జటిలమైన ట్రాఫిక్ సమస్య ఉన్న కూడలిలో అబ్కారీ డిపార్ట్మెంట్ వారు మరో వైన్ షాపుకు లైసెన్సులు మంజూరు చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ ను వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంపై డీసీ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని స్థానికులు యాదయ్య, సత్యనారాయణ, నర్సింహరావు మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ధర్మపురి సుమనళిని పాల్గొన్నారు.

# చాకిరాల సర్పంచ్ అభ్యర్థి చిర్ర రమ్య ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ, విశాలభారతి:** నడిగూడెం మండలం, చాకిరాల గ్రామపంచాయతీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన చిర్రా రమ్య ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డిని కలిసి తమకు పార్టీ అభ్యర్థిగా ప్రకటించి తన గెలుపునకు కృషి చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిర్రా రమ్యను అభినందించారు. సర్పంచ్ పదవి ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబును స్థానిక శాసనసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజల ఆశీస్సులతో మడిపల్లిని అభివృద్ధి చేస్తా



**తొర్రూరు, విశాలభారతి:** జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే గ్రామ దేవతల ఆశీస్సులతో మడిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మడిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నలుగురి రామలింగం అన్నారు.శనివారం గ్రామ శివారులో ఉన్న గండి మైసమ్మ ఆలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రామలింగం మద్దతుదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని,గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానన్నారు. ఈ ఎన్నికల్లో న్యాయమే గెలుస్తుందని ప్రజలు తనకు మద్దతుగా మంచి తీర్పు ఇస్తారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# బయటపడ్డా అసలు నిందితుడు

- అర్బన్ పార్క్ దుప్పుల వేటకేసులో లొంగిపోన మెచ్చా రఘు
- ఉద్యోగులను ముందుగా నిందితులుగా చూపడంతో దర్యాప్తుపై పెరిగిన అనుమానాలు
- రఘుపై 3–7 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు



**సత్తుపల్లి, విశాలభారతి:**

నీలాద్రి అర్బన్ పార్క్‌లో జరిగిన దుప్పుల వేట కేసులో ప్రధాన నిందితుడు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోదరుడి తనయుడు మెచ్చా రఘు అన్న విషయం చివరకు వెలుగులోకి వచ్చింది. శుక్రవారం రఘు సత్తుపల్లి ఎఫ్ఎఓ వాడపల్లి మంజుల సమక్షంలో లొంగిపోయాడు. అతడితో పాటు దమ్మపేట మండలం గొర్రెగుట్టకు చెందిన కుంజా భరత్ కూడా లొంగిపోయినట్లు అధికారులు తెలిపారు. గత నెల 29 నుంచి స్వేచ్ఛ పత్రిక వరుస కథనాలు వెలువరించడంతో కేసు మళ్లీ వేగం అందుకుంది. ఈ కేసులో తొలుత అర్బన్ పార్క్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పంతంగి గోపికృష్ణ, సొంఠి శ్రీరాంప్రసాద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడంతో ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయి. వేట జరిగిన రాత్రి 'వారాహి' స్టిక్కర్ ఉన్న వాహనం పార్క్‌లోకి ప్రవేశించినట్లు సీసీ కెమెరాలు స్పష్టంగా చూపించినా, ఆ వాహనం యజమాని వివరాలు వెల్లడించకపోవడం దర్యాప్తుపై విమర్శలకు కారణమైంది. కాగా రఘు ప్రధాన పాత్ర పోషించినప్పటికీ కేసులో ఆయన్ని ఏ2గా చేర్చి, ఉద్యోగుల పేర్లను ఏ1, ఏ3, ఏ4గా నమోదు చేయడం ఏమిటో అనీ ప్రజలు ప్రశ్నిస్తున్న అంశంగా మారింది.





వివాహ విందులో దుప్పుల మాంసం వడ్డించిన ఘటన కూడా ఈ వేటకే సంబంధమని దర్యాప్తులో తేలింది. రఘు వివాహ వేడుక నేపథ్యంలో అర్బన్ పార్క్‌లో ఐదు దుప్పులను వేటాడి సుమారు 400 కిలోల దుప్పి మాంసాన్ని విందుకు తరలించినట్లు అటవీశాఖ నిర్ధారించింది. తుపాకీ కొన్నది రఘేనని, వేటలో కీలక పాత్ర అతనిదేనని స్పష్టమైనా, తమ అబ్బాయిని ఏ1గా ఎందుకు చేర్చారని గోపికృష్ణ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

అక్టోబర్‌లో రాత్రి 11 గంటల సమయంలో కొందరు వ్యక్తులు కారులో పార్క్‌లోకి ప్రవేశించి ఐదు దుప్పులను వేటాడి తీసుకెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజీల్లో కనిపించింది. ఆ రాత్రి గాయపడి తప్పించుకున్న మరో దుప్పి మరుసటి రోజు బైపాస్ రోడ్ సమీపంలో కనిపించగా అటవీ సిబ్బంది స్వాధీనపర్చుకున్నారు. దానిని వైద్యం చేసి పార్క్‌లో విడిచేశామని అధికారులు చెప్పినా, వాస్తవానికి దుప్పి వేటగాయాల కారణంగా మృతి చెందిందని స్థానికంగా వినిపిస్తున్న గుసగుసలు భిన్నంగా ఉన్నాయి.

రఘు ఉపయోగించిన తుపాకీ ఎక్కడి నుంచి వచ్చిందన్న ప్రశ్న ఇంకా అనుమానంగానే ఉంది. లైసెన్స్ ఉన్న తుపాకీని అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో సరెండర్ చేసినప్పటికీ, వేటలో వాడిన ఆయుధం మూలాలు ఇంకా బయటపెట్టలేదు. రఘు గతంలో కూడా వేటాడాడా, వేట సమయంలో అటవీశాఖ సిబ్బంది ఎవరైనా సహకరించారా, వాహనాల ప్రయాణ వివరాలు ఎందుకు ఆలస్యంగా వెల్లడించారు? అన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రారంభ దశలో అటవీశాఖ స్పష్టత చూపకపోవడంపై పర్యావరణ ప్రేమికులు విమర్శలను వ్యక్తం చేశారు.

ప్రాథమిక విచారణ ఆధారంగా రఘుపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద పలు సెక్షన్లు అమలయ్యాయి. అధికారుల ప్రకారం కనీసం మూడు నుంచి ఏడు ఏళ్ల జైలు శిక్షతో పాటు వేటలో ఉపయోగించిన వాహనాల స్వాధీనం, భారీ జరిమానాలు తప్పవు. లొంగిపోయిన రఘు, భరత్‌లను అధికారులు విడిగా విచారించి సాయంత్రం రిమాండ్‌కు తరలించారు. రెండు ఘటనలు—అర్బన్ పార్క్‌లో వేట, వివాహ విందుకు మాంసం తరలింపు—పరస్పరం అనుసంధానమై ఉన్నాయని అటవీశాఖ స్పష్టంచేసింది.

ఈ కేసు పూర్తి వివరాలు వెలుగులోకి రావడంతో ఖమ్మం జిల్లాలో ఇది ఇప్పటివరకు నమోదైన అతిపెద్ద వన్యప్రాణుల వేట కుంభకోణంగా మారింది. ఎవరూ మినహాయింపు లేకుండా చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదికను వెంటనే విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కేసీఆర్ దీక్ష దివస్ పురస్కరించుకొని భారీ ముషాయిరా



**హైదరాబాద్, విశాలభారతి:** కేసీఆర్ దీక్ష దివస్ 10వ రోజు సందర్భంగా తంజీమ్ఎఅదబ్ ఆధ్వర్యంలో "కేసీఆర్ నాయకత్వంతెలంగాణ ఉద్యమం గతం మరియు వర్తమానం" అనే ప్రధాన అంశంతో ప్రత్యేక ముశాయిరా కార్యక్రమం నిర్వహించబడుతోందని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముఖీద్ చందా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం నాయకత్వం, చారిత్రక పాత్రను స్మరించుకునే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ ముశాయిరా డిసెంబర్ ఎనిమిదవ తేదీన సోమవారం సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని ఉర్దూ మస్కన్, చౌమహల్లా ప్యాలెస్ ఎదరుగా కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రత్యేక అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ కేటీఆర్, గౌరవ అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే టీ. హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ మొహమ్మద్ సలీం అదే విధంగా ప్రముఖ కవులు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు మరియు రచయితలు పాల్గొని తెలంగాణ ఉద్యమంపై, కేసీఆర్ నాయకత్వంపై తమ సాహిత్య రూపకల్పనలను వినిపించనున్నారని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు, రాష్ట్ర నలుమూలల నుండి బీఆర్ఎస్ నాయకులు, కవులు, సాహితీవేత్తలు, రచయితలు, యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో పాల్గొనాలని ప్రతి ఒక్కరికీ ఫ్రీ ఎంట్రీ ఉంటుందని సాహిత్యాభిమానులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, తెలంగాణ ఉద్యమ యాత్రను సాంస్కృతికంగా స్మరించుకునే ఈ వేడుకలో పాల్గొనవలసిందిగా కోరుతున్నానని అన్నారు.

## అయ్యప్ప మాల వివాదం.. నల్ల మల్లారెడ్డి కాలేజీ ముట్టడి



**విశాలభారతి, మేడ్చల్:** నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న విద్యార్థులతో వ్యవహరించిన తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ, బీజేవైఎం ఆధ్వర్యంలో కాలేజీని ముట్టడించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, హిందూ సంఘాల నాయకులు కాలేజీ వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు కాలేజీ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు, బీజేవైఎం కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కాలేజీ ఆస్తి ధ్వంసానికి కూడా ప్రయత్నం జరిగినట్లు సమాచారం.కాలేజీ యాజమాన్యం వైఖరిపై బీజేపీ నేత, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ చర్యలు తీసుకోలేదని, హిందూ భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన సిబ్బందిపై వేటు వేయాలని డిమాండ్ చేశారు.ఉద్రిక్తత నేపథ్యంలో, యాజమాన్యం సంఘటనకు కారణమైన ప్రిన్సిపల్ రమేష్‌ద్వారా విద్యార్థుల ముందు బహిరంగ క్షమాపణ చెప్పించింది. ఇకపై అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థులపై ఏ విధమైన ఆంక్షలు ఉండబోవని, కాలేజీ ప్రాంగణంలో హిందూత్వ వ్యతిరేక చర్యలు జరగకుండా పర్యవేక్షిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. విద్యార్థుల హక్కులు, గౌరవం కాపాడటమే యువమోర్చా ధర్మమని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ప్రతిస్పందిస్తామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి హెచ్చరించారు.

## ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలి

- తక్షణమే కోటి రూపాయలు మంజూరు చేయాలి
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**ముషీరాబాద్, విశాలభారతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాటం చేసి ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. తక్షణమే కోటి రూపాయలు మంజూరు చేయాలని కోరారు. శనివారం ఈశ్వర్ చారి మృతదేహానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య, మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఫలాలు రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీలకు అందాలనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకున్నందున బీసీ సమాజం మొత్తం ఆయన కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. ఈశ్వర్ చారి కి ముగ్గురు చిన్న పిల్లలు తల్లి భార్య ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి కోటి రూపాయలతో పాటు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలానే ఎలాంటి జాప్యం చేయకుండా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఆందోళనలు మరింత తీవ్రతరమయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్



- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు రాములు యాదవ్

**మర్పల్లి, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ రాష్ట్ర సీనియర్ నాయకులు యాదవ్ అన్నారు. శనివారం పట్లూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బైండ్ల బాలింగం మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ రాష్ట్ర నాయకులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మన్నె పాండు, మహేష్, మొరంగపల్లి సురేష్, నాప్పరి రాజు, రాకేష్, ధరమ్ సింగ్, సురేష్, ప్రేమ్ కుమార్, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో కాంగ్రెస్ సంబురాలు

**సికింద్రాబాద్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా, సికింద్రాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో సంబరాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు సికింద్రాబాద్ సీతాఫలమండిలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ప్రజా సభ, అభివృద్ధి సమీక్ష, ప్రజాల తో సంభాషణ, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రజల హామీల అమలు గృహ లక్ష్మి , చెక్కుల పంపిణీ, రైతు బంధు, రైతు హక్కుల రక్షణ, విద్యార్థులకు పథకాలు, ఆరోగ్య పించన్లు, ఉద్యోగాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో అభివృద్ధి ప్రాజెక్టులు, జిహెచ్ఎంసి పథకాలు, ప్రజల సమస్యల పరిష్కారం 2047 విజన్ అమలు పైన ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా సంఘాలు, రైల్వే కార్మికులు, స్థానిక ప్రజలు విస్తృతంగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.



## బీసీ హక్కులకై సాయి ఈశ్వాచారి ప్రాణ త్యాగం

- బీసీల రిజర్వేషన్ అమలు చేయాలి
- విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల పద్మాచారి డిమాండ్



**ఖమ్మం, విశాలభారతి:**

బీసీల న్యాయమైన హక్కులను అమలు చేయాలని సాయి ఈశ్వర చారి చేసినా ప్రాణత్యాగం రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఇప్పటికైనా బీసీలకు చెందాల్సిన న్యాయమైన హక్కులను, రిజర్వేషన్ అమలు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల పద్మ చారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు జరగలేదని మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డ సాయి ఈశ్వరచారి ప్రాణ త్యాగాన్ని స్మరిస్తూ శనివారం ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి పెవిలియన్ గ్రౌండ్ అమరవీరుల స్తూపం వద్ద ఈశ్వరాచారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బచ్చల పద్మాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంతాచారి తన అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని మరొక విశ్వబ్రాహ్మణుడు ప్రాణ త్యాగానికి పాల్పడటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు చేయాలంటే ఇంకెంతమంది ప్రాణాలు పోగొట్టుకోవాలని ప్రభుత్వ పనితీరును ప్రశ్నించారు. తమ హక్కుల కోసం ఉద్యమించి పోరాడాలే తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీసీలకు విజ్ఞప్తి చేశారు. ఇకముందు ఇటువంటి ఆత్మహత్యలు ఎవరు కూడా చేసుకోవద్దని సూచించారు. ఈశ్వర చారి కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్వర రావు, రావుల హనుమంత రావు, చెన్నోజు పుల్లాచారి, గంటల సాంబశివరావు, నర్సింగోజు కృష్ణమాచారి, జనార్ధన చారి, నేలకొండ వీరాచారి, సంతోష్, నార్ల శేషయ్య, లింగయ్య, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాలకు దూరంగా ఎస్‌టిపి ప్లాంట్ నిర్మించాలి

- ఐదు రోజులుగా ధర్నా
- నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంత వరకు పోరాటం కొనసాగిస్తాం
- దండెం రాజశేఖర్ రెడ్డి




**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్‌పేటలో నిర్మించ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టిపి) నిర్మాణ పనులకు వ్యతిరేకంగా స్థానిక ప్రజల పోరాటం కొనసాగుతోంది. గత ఐదు రోజులుగా స్థానిక నాయకుడు దండెం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేస్తున్నారు.జనావాసాల మధ్య ఎస్‌టిపి నిర్మాణం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని, ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం బాధాకరమని నిరసనకారులు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకునేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని దండెం రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## నేడు శివకేశవుల ఆలయంలో మహా రుద్రాభిషేకం

**ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం గౌరెల్లి గ్రామంలోని స్వయంభు శివకేశవుల క్షేత్రంలోని శివాలయంలో నేడు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉదయం 8 గంటల నుండి ఆలయ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం, రుద్ర హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచాల శ్రీనివాస్, డైరెక్టర్లు నిరుడు రాజు, గ్యార దివ్యదాస్, చెట్టిగారి రాజేష్ తదితరులు కోరారు.

## నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ, హనుమాన్ నగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం రోజు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీలో మిగతా వీధుల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా తొలగించే దిశగా మౌలిక వసతుల పనులను దశలవారీగా ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రస్తుతం జరుగుతున్న పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ హేము నాయక్, కాలనీ అధ్యక్షులు విట్టల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ కార్యదర్శులు గోవిందా చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు ఈట్టబోయిన నర్సింహా, ఎర్ర శ్రీకాంత్, అలాగే ఇతర నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ చందా పాషా సేవలు ప్రశంసనీయం



వికారాబాద్ జిల్లా, విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ 63వ రైజింగ్ డే కార్యక్రమాలు వికారాబాద్ జిల్లాలో సత్కారంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గౌరవనీయులైన జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా గారికి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అభినందన ప్రశంసా పత్రం ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. హోంగార్డులు క్రమ శిక్షణ, నిజాయితీ, అంకిత భావంతో పనిచేసి పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలని హోంగార్డులు పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణ విధులు నిర్వహిస్తున్నారన్నారు. హోంగార్డ్స్ సేవలు పోలీసు శాఖకు కీలకమైనవని, సామాజిక భద్రతలో హోంగార్డ్స్ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా విధులపట్ల నిబద్ధత చూపుతున్న హోంగార్డ్‌స్‌ను ఇలాగే ప్రోత్సహించే కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా పోలీస్ అధికారులు మరియు హోంగార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఏకగ్రీవం అయినా నర్సాపూర్ తాండ సర్పంచ్
- కాంగ్రెస్ అభ్యర్థుల భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం



**మర్పల్లి, విశాలభారతి:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని నర్సాపూర్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ చెందిన అభ్యర్థి ఆంబోత్ కమ్లి బాయ్, భర్త లక్కీరామ్ ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్లూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్ రాములు యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసిన ప్రజలు పార్టీకి పట్టం కట్టబోతున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొరంగపల్లి సురేష్, మహేష్, రాకేష్, నాప్పరి రాజు, మన్నే పాండు ధరమ్ సింగ్, సేవ్యా నాయక్, నారాయణ నాయక్, హరి నాయక్,చిన్న తండా రవి , అఖిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండలో సంవిధాన దినోత్సవం



**హైదరాబాద్, విశాలభారతి:** రాచకొండ కమిషనరేట్ నేరేడ్మేట్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగంలోని ప్రవేశికని చదివి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సిపి ప్రతిజ్ఞలో తెలిపారు. మన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని ఆయన తెలిపాడు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని యథావిధిగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సారాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

- ప్రజలతో ప్రమాణ స్వీకారం – చట్టవిరుద్ధ సారాయిపై కఠిన చర్యలు
- చట్టవిరుద్ధ సారాయిపై కఠిన చర్యలు – అధికారుల హెచ్చరిక
- సారాయి మానవ జీవితాలను చీకటిలోకి నెడుతుంది: టౌన్ సీఐ మహేందర్ రెడ్డి
- తండావాసులతో ప్రమాణ స్వీకారం – సారాయికి గుడ్‌బై




**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భవానీనగర్ తండాలో శనివారం సాయంత్రం ఎక్సైజ్ మరియు పోలీసు శాఖలు సంయుక్తంగా సారాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. తండాలో పెరుగుతున్న అనధికారిక సారాయి తయారీ, వినియోగం, అమ్మకాలపై అడ్డుకట్ట వేయాలని అధికారులు సంకల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ టౌన్ సీఐ జి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సారాయి మానవ జీవితాన్ని చీకటిలోకి నెట్టే అత్యంత ప్రమాదకర వ్యసనమని హెచ్చరించారు. కుటుంబాలు కూలిపోవడం, యువత దారి తప్పడం, ఆరోగ్య సమస్యలు పెరగడం వంటి అనారోగ్య పరిస్థితులకు ఇది కారణమవుతుందని తెలిపారు. అదే విధంగా, ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి మరియు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ సి.హెచ్. నీరజ మాట్లాడుతూ, ఇకపై భవానీనగర్ తండాలో సారాయి తయారీ, రవాణా, అమ్మకం జరిపిన ఎవరిపైనైనా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక ఎస్ఐలు అశోక్, మౌనిక, టౌన్ ఎస్సై షాకీర్, సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో తండా ప్రజలతో నిషేధిత సారాయి వినియోగాన్ని పూర్తిగా నిరోధించేలా ప్రమాణం చేయించడం విశేషం. యువత ఆరోగ్యంగా ఉండాలి, కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి అనేది పోలీసు-ఎక్సైజ్ శాఖల లక్ష్యమని అధికారులు పునరుద్ఘాటించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని కోరారు. సారాయి నిర్మూలనతో తండా సమాజం అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే ప్రయత్నాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు.

# ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి: కామ్రేడ్ అశోక్**

**బయ్యారం, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధి సుంచు బందం తండ, భీమ్లా తండ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో కామ్రేడ్ అశోక్ అన్న మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో 7 గ్రామ పంచాయతీలకు మా పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. గ్రామ పంచాయతీ ల అభ్యర్థులు కొత్తగూడెం అరెం కోటమ్మ, కోయగూడెం, పూసం నాగేంద్రబాబు, కాచినపల్లి ఇరుప మీనా, కంబాలపల్లి, సువర్ణపాక సునీత, అల్లిగూడెం, భూక్య వీరన్న, నారాయణపురం, బత్తుల రమణ,ఙ ఉప్పలపాడు, భూక్య హనుమ, మా పార్టీ గత 57సంవత్సరాల నుండి రాష్ట్రం లో, దేశంలో, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ప్రజా ఉద్యమాలు చేసింది. భూమి, భుక్తి, విముక్తి, కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం, అనేకమంది అమరవీరులు ప్రాణత్యాగం చేశారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిరిజనులకు, నిరుపేదలకు, అటవీ ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను నరికించి రైతాంగానికి పంచింది. మా పార్టీ నాయకత్వం లో పోరాటాల ద్వారా మౌలిక వసతులైన (నీటి వనరులు) చెరువులు, కుంటలు, బావులు ఏర్పాటు చేయడమే కాకుండా, రోడ్లు, ఇంటి నిర్మాణాలు, కరెంటు సౌలభ్యం



కూడా పార్టీ నాయకత్వాన, పోరాడి సాధించుకోవడం జరిగింది. పోడు భూములకు పట్టా హక్కులకై పార్టీ నాయకత్వంలో పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి, పోరాటం చేసి విజయం సాధించింది. ఈ విజయాల సాధన కొరకు ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను ధారపోశార ని కామ్రేడ్ అశోకన్న అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన ఉద్యమ సైదాంతిక వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని గోదావరి లోయ విప్లవోద్యమం లో లక్షలాది ప్రజలు కదిలి వచ్చారు. రాజ్యం (పోలీసు) చేతిలో, భూస్వాముల గుండాల చేతిలో, అనారోగ్యాలతో, సహజ మరణాలతో ముఖ్యంగా ఎక్కువగా బూటకపు ఎన్కౌంటర్లలో వేల మంది విప్లవకారులు హతమైనారు. వారి రక్త తర్పణంతో నే మనకు ఈ విజయాలు అనగా పోడు భూములు వాటికి మౌలిక వసతులు. పాఠశాలలు రోడ్లు, కరెంటు వగైరా పార్టీ త్యాగాలు ప్రజలకు బాగా తెలుసని కామ్రేడ్ అశోకన్న అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఈటల

**హన్మకొండ, విశాలభారతి:**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఎంపీ ఈటల రాజేందర్. సర్పంచ్ అభ్యర్థి శంకరయ్యకు ఓటు వేయాలని ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో మాట్లాడారు. ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్యమంత్రిగా నేను చేసిన సేవలు చూసి మల్కాజిగిరి ప్రజలు నన్ను ఒడిలో పెట్టుకుని నాలుగు లక్షల మెజారితో గెలిపించారు. వారి రుణం తీర్చడానికి రెండేళ్లుగా అనుక్షణం పనిచేస్తున్న. హుజూరాబాద్ ప్రజలు మళ్లీ రండి అంటే వచ్చిన. సర్పంచ్ లను గెలిపిస్తే మళ్లీ ఇక్కడికి వచ్చి మీకోసం పనిచేసే అవకాశం దొరుకుతుంది. శంకరయ్య మీకోసం అన్ని పనులు చేయడానికి అందుబాటులో ఉంటారు. గ్రామపంచాయితీ సఫాయి కార్మికులకు జీతాలు ఢిల్లీ నుండి వస్తాయి. గ్రామాల అభివృద్ధికి నిధులు అన్నీ కేంద్రం నుండే వస్తున్నాయి. భీంపల్లికి రెండళ్ల నుండి ఒక్క నాయకుడు వచ్చిన దిక్కులేదు. కేసీఆర్ తాత దగ్గర నిధులు తెస్తా అంటే ఓటు వేస్తిరి. ఇటు పక్కనే ఎవరు రాకపాయే. నీసం చనిపోతే, పెళ్లికి సాయం కూడా అందకపాయే? ఈ ఊరు సమ్మయ్య మొన్న వచ్చిండు. పది లక్షలు పెట్టి గుండెకు మిషన్ పెట్టిస్తే బ్రతికిన అని చెప్పిండు. ఇక్కడ ఉన్నా లేక పోయినా మీ గురించి నేను తపన పడుతున్నా. ఈ రెండేళ్లలో మీకు హిస్పిటల్ సాయం, కళ్ల ఆపరేషన్, కళ్ల అద్దాలు ఎవరన్నా ఇప్పించారా? మరి ఎందుకు వాళ్ళు? ఆపద వస్తే ఆదుకుంటారని గెలిపిస్తే పత్తా లేరు. వాళ్ళ సంగతి ఎందో అర్థం అయ్యింది కదా. మాటలు కోటలు దాటుతాయి కాళ్ళు తంగెళ్లు దాటవు అని రుజువయ్యింది. మళ్లీ మనమే అన్ని పనులు చేసుకుందాం. శకరయ్యను క్రికెట్ గుర్తు మూడవ నంబర్ మీద ఓటు వేసి గెలిపించండి. మీకు కాలుకు ముళ్లు గుచ్చుకుంటే పన్నుతో పీకే సేవ చేస్తాడు ఆయనకు నేను అండగా ఉంటా అని అన్నారు.



# సంస్కరణ దిశగా రాచకొండ పోలీసుల ముందడుగు



**హైదరాబాద్, విశాలభారతి:** సాధారణంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా ఉంచుతారు. అయితే ఇందుకు భిన్నంగా వారిని కేవలం ఇంటికే పరిమితం చేయకుండా నూతన సంస్కరణల దిశగా రాచకొండ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సాంప్రదాయ పర్యవేక్షణకు భిన్నంగా, ఈసారి హిస్టరీ షీటర్లను సామాజిక సేవలోకి/ప్రజా జీవితంలోకి తీసుకువచ్చారు. పరివర్తనలో మార్పు కలిగిన హిస్టరీ షీటర్ లను ఎంపిక చేసి.. వారిని ఉప్పల్, ఎల్బీనగర్, ఈసీఐఎల్ వంటి ప్రధాన జంక్షన్లలలో ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వాములను చేశారు. సమాజ గమనంలో నడవడికలో అనుకోని పరిస్థితుల వల్ల దారి తప్పిన హిస్టరీ షీటర్లు, వలంటీర్లు, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల రాకపోకలు నియంత్రిస్తూ, ప్రయాణికులను దారి చూపిస్తున్నారు. అందులో భాగంగా కుషాయిగూడ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణ, అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛందంగా సత్ప్రవర్తన కలిగిన 20 రౌడీషీటర్లు, అలాగే ఉప్పల్ పోలీస్‌స్టేషన్ నుండి 20 మంది రౌడీషీటర్లు, ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ నుండి 20 రౌడీషీటర్లు పోలీసులకు సహకరించారు. గతంలో చేసిన తప్పులు గుర్తున్నాయి.. ఇప్పుడు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం రావడం గర్వంగా ఉంది" అని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చెబుతున్నారు. సమాజం తమను తిరస్కరించిన స్థితి నుండి, వారికి సేవ చేసే స్థాయికి రావడం కొత్త జీవితానికి నాంది పలికిందన్నారు. పోలీస్ సర్వైలెన్సు లో ఉన్న మరికొందరిని కూడా ఇలాంటి సంస్కరణాత్మక కార్యక్రమాల్లో భాగం చేయాలని రాచకొండ పోలీసులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సమాజం మంచి మార్పు దిశగా అడుగులు వేయడమే తమ లక్ష్యమని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

# ఆత్మహత్యలు వద్దు ,పోరాడి హక్కులు సాధించుకుద్దాం

**డాక్టర్ చినుకని శివప్రసాద్**



**చౌటుప్పల్, విశాలభారతి:** ఆత్మహత్యలు వద్దు పోరాడి సాధించుకుద్దామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాధనలో 12 వందల మందికి పైగా బీసీ, బహుజన, వంచిత వర్గాల బిడ్డలు తమ ప్రాణాలు అర్పించారు ఇక చాలు. ఇక నుంచి బలిదానాలు కాదు ,పోరాటమే మార్గం.మన హక్కులు,మన రిజర్వేషన్లు మన గౌరవం ఆత్మహత్యలతో రాదు ఐక్యత,స్ఫూర్తి,రాజకీయ చైతన్యంతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.ప్రాణం విలువైనది పోతే తిరిగి రాదు.పోరాటం పవిత్రమైనది కానీ ఆత్మబలిదానం దానికి మార్గం కాదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సాయిఈశ్వర చారి ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరమని వారి కుటుంబానికి అయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.సహస్ర ఫౌండేషన్ ఆ కుటుంబానికి అండగా ఉంటుంది అని పేర్కొన్నారు.

# అంబేద్కర్‌కి ఘన నివాళులు

**హైదరాబాద్, విశాలభారతి:** విశ్వవిజ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ తార్నాక డివిజన్, లాలాపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారూ మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో ఉన్న బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బీ.ఆర్ అంబేద్కర్ , ఆయన ఆశయాలను మరకూడదన్నారు.

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద అంబర్‌పేట్ చెక్‌పోస్ట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ..దేశానికి దిశా, దశ చూపించి సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్, నాయకులు చిత్రం కృష్ణ, గట్టు నరసింహ, మంద శివ, చిత్రం బాలరాజ్, బంటి, శ్రీశైలం పాల్గొన్నారు.

**గండిపేట్, విశాలభారతి :** బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అన్ని మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా మణికొండ శివాజీనగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రీరాములు, బషీర్, శ్రవణ్ కుమార్, గంగాధర్, సంతోష్ కుమార్, మణికొండ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పాల్వంచ, విశాలభారతి;** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఆయన విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో అఖిల భారత యస్సీ, యస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కొత్వాల శ్రీనివాసరావు, జాలే జానకిరెడ్డి, బరపటి వాసుదేవ రావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, బద్దె కిషోర్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, డిష్ నాగేశ్వరావు, చంద్ పాషా, బావ్ సింగ్, సాంబయ్య, రత్నం, గుర్రం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్, విశాలభారతి:** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీతాఫల్మండి డివిజన్లోని చౌరస్తా అంబేద్కర్ విగ్రహం పూలమాలతో నివాళులర్పించి, జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, భాస్కర్ గిరి, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు, ఇవి నరేష్, ఆదర్శ ముదిరాజ్, సురేందర్,దత్తు అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు విద్యాసాగర్, చంద్ర శేఖర్, సీతారాం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, రావి నారాయణరెడ్డి కాలనీ 3లో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్, చిర్రా శేఖర్, మహిళ నాయకురాలు కాటి అరుణ, శ్రీదేవి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.





**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆకాంక్షల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ మైసయ్య రాపోలు శ్రీరాములు, దొంతిలింగ ముదిరాజ్ , అశోక్ భూగర్భ పరిరక్షణ సమితి,గరుగుల యాకయ్య , చిల్ల అంజయ్య, ఏసు రాజు, జై భీమ్ అజయ్ పాల్గొన్నారు.

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో రా జ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ అంబెద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి నాయకులు దావా శివప్రసాద్ మాదిగ, ఎడ్ల రుద్రి మాదిగ ,విజయ్ కుమార్ మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, సురారం సుజాత మాదిగ, రవి మాదిగ, బొల్లు శ్రీనివాస్ హోలీ దాసరి, స్థానిక బస్తి నాయకులు గ్యార శ్రీహరి మాదిగ, మల్లేష్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, తెలంగాణ ఉద్యమకారులు జెనిగే విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, అనుముగల్ మాదిగ సంఘం అధ్యక్షులు జెనిగే కుమార్, బీజేపీ నాయకులు శక్తి సింగ్, ఈటబోయిన నరసింహ,పాల్గొన్నారు.

**చిట్యాల, విశాలభారతి:** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోమటి రెడ్డి చిన్నవెంకటరెడ్డి మాజీ మున్సిపాల్ చైర్మన్,పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పోకల అశోక్, పోకల యేసురత్నం,జంపాలా వెంకన్న, పోషబోయిన నరసింహ, యస్ కే ఫరీద్, చిత్రగంటి నాగరాజు, నూనె శ్రీకాంత్,దాసరి వెంకన్న, రుద్రారపు లింగస్వామి జిట్టా శ్రీకాంత్,గాదె రవి, కాటమయ, హరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారంద స్వామి, దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న, సీపీఐ నాయకులు సోమిడి శేఖర్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామచరణ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం మనోజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్‌రాజు, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు పందికోటి ఎల్లయ్య, దళిత నాయకులు ఆదామ్, లింగమయ్య తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.







**మర్పల్లి, విశాలభారతి:** భారతదేశ ప్రజల సమానత్వం న్యాయం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల యువజన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తక్కలి శివ కొనియాడారు. శనివారం 70 అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోట్లాదిమంది జీవితాల్లో వెలుగుల నుంచి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ స్మారక భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం,రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహ,సీనియర్ నాయకులు రావుల స్వామి ,చౌటుప్పల్ మున్సిపాల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్,ఊదరి యాదయ్య,ఎండి ఎజాస్,ఉదరి మహేష్,బెడద లింగస్వామి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట, విశాలభారతి:** భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించాలని ఏఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. భారతదేశానికి రాజ్యాంగానికి అందించిన మహోన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా.అంబేద్కర్ అని అన్నారు. వారి జీవితం మొత్తం దేశానికి, అణగారిన పేద బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలని అన్నారు. కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.







విశాల భారతి Real Talk
రియల్ టాక్

విశాల భారతి

www.vishalabharati.com
epaper.vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
07 డిసెంబర్ 2025


# ఈ ఏడాదిలో అన్నీ మోసాలే

## కొనుగోళ్లు లేక బయటపడిన వ్యాపారుల దందా

### తక్కువ ధరకే భూములు, బై బ్యాక్, ప్రీ లాంచ్ల పేరిట వందల కోట్లు మాయం

రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి చెందుతున్న కొద్దీ, కొద్దరు కొందరు వ్యాపారులు మోసాలకు దిగారు. ప్రజల సొమ్ముపై కన్నేసి వందల కోట్లు ఒక్క ఏడాదిలోని సేకరించారు. అద్భుతమైన ఆఫర్లు, ఆకట్టుకునే ప్రకటనలు, తక్కువ ధరకే ప్లాట్లు, ఊహించని లాభాలు, ఒకసారి పెట్టుబడి తో ప్రతి నెలా ఆదాయం, ముందస్తు బుకింగ్ నగరంలో వందలాది కుటుంబాలు తీవ్ర నష్టాల్లో పడిపోయాయి. మధ్యతరగతి ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మహిళా పొదుపు సంఘాలు, విదేశాల్లో నివాసముండే తెలుగు వారిని కూడా వదలకుండా ఒక్క ఏడాదిలో ప్రజల సొమ్ముతో రియల్ మోసాలకు తెగబడ్డారు.

- హైదరాబాద్, విశాలభారతి

### ఏవీ ఇన్‌ఫ్రాకాన్ మోసం... 500 మందికి కుచ్చుటోపీ


"పది లక్షలు పెట్టండి... ఏడాది లోపే సగం డబ్బు అదనంగా ఇస్తాం", "తక్కువ ధరలో రెండు పడకల ప్లాటు", "డబ్బు తిరిగి తీసుకునే హామీ" అంటూ ఏవీ ఇన్‌ఫ్రాకాన్ అనే సంస్థ భారీగా ప్రచారం చేసింది. మార్కెటింగ్ మాటలకు ఆకర్షితులైన జనాలు కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టారు. విచారణలో ఇప్పటివరకు 500 మందికి పైగా పెట్టుబడిదారులు మోసపోయినట్లు బయటపడింది. వ్యక్తిగత నష్టాలు మరింత భయంకరంగా ఉన్నాయి. మియాపూర్‌కు చెందిన ఒక వృద్ధుడు తన జీవిత పొదుపులైన రూ.84 లక్షలు ఇచ్చి మోసపోయాడు. అనుమతులు లేని ప్లాన్లు, నకిలీ పత్రాలు, బోగస్ భూములు ఇవన్నీ కలిపి పెద్ద నకిలీ గుంపే పనిచేసినట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తం మోసం బయటపడినది రూ.20–25 కోట్లుగా అధికారులు చెబుతున్న, జనాలకు చేసిన నష్టం 100 కోట్లకు చేరుతుందని అంచనా ఉంది.

### స్క్వేర్స్ అండ్ యార్డ్స్ సంస్థ వలలో 120 మంది



"పెట్టుబడిపై ప్రతి నెల గ్యారంటీ ఆదాయం ఇస్తాం", "ఏడు నెలలు పూర్తయ్యాక మీ డబ్బు రెట్టింపు అవుతుంది" అంటూ నగరంలో 120 మందిని స్క్వేర్స్ అండ్ యార్డ్స్ వలలో వేసుకుంది. కొన్ని నెలల పాటు ఆదాయం ఇచ్చి నమ్మబలికి, తర్వాత చెల్లింపులు ఆపేసి కార్యాలయం మూసివేశారు.

### నార్సింగిలో నకిలీ వెంచర్....



స్కంద శ్రీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అనే పేరుతో దొంగ పత్రాలు సృష్టించి ఇద్దరు మహిళల నుంచి రూ.22.5 లక్షలు వసూలు చేసింది. చూపించిన పత్రాలు మొత్తం నకిలీ అని బోయిన్‌పల్లి పోలీసులు నిర్ధారించారు. చిన్న కేసులే ఎక్కువగా ఉన్నా, ఇవి పెద్ద మోసాలకూ దారితీస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.

### అనుమతుల్లేకుండా యదేచ్ఛగా దందా...

అక్రమంగా సాగుతున్న అమ్మకాలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (టి.జి.–రెరా), అనుమతులు ఇచ్చే సంస్థల పర్యవేక్షణ లోపమే ఈ తరహా మోసాలకు హైదరాబాద్ రియాల్టీ వేదికగా మార్చింది. దీంతోనే వందలాదిమంది అమాయకుల కష్టార్జితం దొంగ వ్యాపారుల చేతిలోకి వెళ్ళింది. ఫిర్యాదులు ఇచ్చి, బాధితులు బయటపడితే గాని చర్యలు తీసుకోవడంలో నియంత్రణ, పర్యవేక్షణ సంస్థలు దృష్టి పెట్టడం లేదు. దీంతోనే భవిష్యత్తు అవసరాలకు భరోసామిచ్చే రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులతో జనాలు మోసపోతున్నారు.

### మూడు పద్ధతుల్లో ఎక్కువ మోసాలు...

అనుమతులు లేని ముందు బుకింగులు, హామీగా గ్యారంటీ చెల్లింపు ప్రయోజనాలు, అసంభవమైన లాభ శాతాల వాగ్దానాలతో మోసాలు అత్యధికమని సైబరాబాద్, హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారూ. ఇక సోషల్ మీడియాలో వచ్చే మెసేజ్లను చూసి ఇటీవల ఎక్కువ మంది మోసపోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ సందేశాలు, యూట్యూబ్ ప్రకటనల ద్వారా మోసగాళ్లు జనాల సొమ్మును సమీకరిస్తున్నారు. "ఇవాళ బుకింగ్ చేస్తే తక్కువ ధర", "పరిమిత స్థలాలు మాత్రమే", "రోజుకు ఆదాయం వచ్చే ప్రణాళిక" అంటూ ప్రజలను ఆకట్టుకుని డబ్బు తీసుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగం ఎదుగుతున్నది నిజమే... కానీ అంతే వేగంతో హైదరాబాద్ వేదికగా రియాల్టీ మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. అనుమతుల వివరాలు చూసుకోవడం, రెరా నమోదు తనిఖీ చేయడం, పత్రాలు ధృవీకరించుకోవడం ద్వారా మోసాల బారిన పడే ప్రమాదం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

### జయత్రి రియల్ ఎస్టేట్:

గోపనపల్లిలో తక్కువ ధరకే ప్లాట్లు అంటూ భారీ మోసానికి జయత్రి నిర్మాణ సంస్థ పాల్పడింది. అనుమతులేమీ లేకుండా ముందుగానే బుకింగులు తీసుకోనీ, "భవిష్యత్తులో లే ఔట్ ప్లాన్ ఆమోదం" అని చెప్పడంతో జయత్రి రియల్ ఎస్టేట్ దందా మొదలుపెట్టింది. గోపనపల్లి సమీపంలో లగ్జరీ భూములు సగం ధరకే ఇస్తామని చెప్పి వందలాది మందినీ అడ్వాన్స్ బుకింగులతో కోట్ల రూపాయలు సమీకరించింది. కంపెనీ చేసిన మోసంతో వందలాదిమందికీ చెందిన వందల కోట్ల రూపాయలు ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగస్తులు, మహిళా గ్రూపులు ప్రధానంగా బలయ్యారు. ఆకట్టుకునే బ్రోచర్లు, రంగురంగుల ప్లానింగ్ పేపర్ లతో బుట్టలో వేసుకున్న నిర్వాహకులు నిర్మాణ నమూనాలు చూపించి నెలల తరబడి మభ్యపెట్టిన తరువాత కార్యాలయాలను మూసినా జయత్రీ నిర్మాణ సంస్థ వందలాదిమంది సొంతింటి కలలను కకావికలం చేసింది.

### రూ.19.4 కోట్లతో ఎస్ఎస్ఎల్ఎస్ మాయజాలం:



"భాగస్వామ్య పద్ధతిలో ప్రాజెక్టు నుంచి లాభాలు మీకూ వస్తాయి" అంటూ ఎస్ ఎస్ ఎల్ ఎస్ సంస్థ ప్రజలను నమ్మించింది. నిజానికి ప్రాజెక్టులే లేకుండానే పెట్టుబడిదారులు ఇచ్చిన మొత్తం రూ.19 కోట్లు మాయం చేసింది. చెల్లింపుల పేరుతో ఇచ్చిన రూ.13 కోట్ల విలువైన చెక్కులు అన్ని బౌన్స్ కావడంతో అసలు మోసం వెలుగులోకి వచ్చింది. ప్రధాన ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తితో కదిలిన మోసాల పుట్టలో డజన్ల కొద్ది బాధితులు ఉన్నారని తెలిసింది.

# విశ్వసనీయతలో రాజీలేదు వాసవి గ్రూప్

VASAVI GROUP
You dream. We deliver.



హైదరాబాద్, విశాలభారతి : హైదరాబాద్ రియాలిటీలో 30 సంవత్సరాల పాటు వినియోగదారులకు నమ్మకంతో, ప్రతి ప్రాజెక్టును విశ్వసనీయతలో రాజీ పడకుండా అందించిన వాసవి గ్రూప్... అత్యున్నత నిర్మాణ ప్రమాణాలతో నగర జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోంది. ఇప్పటివరకు 30 రెసిడెన్షియల్, 17 కమర్షియల్ ప్రాజెక్టులు, 310 ఎకరాలకు పైగా విల్లా ప్లాట్లను విజయవంతంగా అభివృద్ధి చేశారు. వచ్చే ఐదు సంవత్సరాలలో 50 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.వాసవి సరోవర్ ప్రాజెక్టు కూకట్పల్లి ప్రాంతంలో మైసమ్మ కుంటపై నిర్మించిన ఒక గొప్ప సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమం. ఎకో ఫ్రెండ్లీ నిర్మాణంతో ఈ ప్రణాళిక పర్యావరణ పరిరక్షణకు, నగరవాసుల కాలుష్య రహిత జీవనశైలికి దోహదం చేస్తోంది. మైసమ్మ కుంట సుందరీకరణలో వాసవి గ్రూప్ తీసుకున్న పాత్ర ప్రత్యేక గుర్తింపు పొందింది, ఇది నగర పర్యావరణాభివృద్ధికి మోడల్ కాన్సెప్ట్‌గా నిలిచింది. వాసవి అర్బన్ ప్రాజెక్టు బాచుపల్లిలో, అత్యుత్తమ భవన నిర్మాణంతో వాస్తవిక జీవనం కోసం ప్రముఖమైన ఎంపికగా ఉంటుంది. కొమటికుంట దత్తత ద్వారా చేపట్టిన పర్యావరణాభివృద్ధి కార్యక్రమం, ఇరిగేషన్, హెచ్ఎండిఏ విభాగాల అనుమతులతో పూర్తి స్థాయిలో నడుస్తోంది. వాసవి గ్రూప్ అన్ని ప్రాజెక్టులు నిబంధనలకు అనుగుణంగా, సరైన అనుమతులతో నిర్మిస్తూ, వినియోగదారుల విశ్వాసం కోసం పనిచేస్తోంది.

సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే తప్పుడు కథనాలు, బురదజల్లే ప్రయత్నాలపై వాసవి గ్రూప్ ఇప్పటికి కొనుగోలుదారులకు జవాబుదారీగనే నిలుస్తుంది. సంస్థ పారదర్శకతకు భంగం కలిగించేలా జరుగుతున్న ప్రయత్నాలను చట్టబద్ధంగా ఎదుర్కొంటూనే, కొనుగోలుదారులకు భరోసానిస్తుంది. ఇప్పటికీ ఆందోళన కలిగించేలా వార్తా ప్రచారాలు జరుగుతున్న కస్టమర్లకు అనుమానాలను నివృత్తి చేస్తూ ముందుకు సాగుతుంది. వినియోగదారులకు అన్ని సమాచారాన్ని అందించి, నమ్మకానికి నిలబెట్టుకునే విధంగా నిరంతరం కృషి చేస్తుంది. వాసవి నమ్మకాన్ని పునాదులుగా చేసుకొని, ఇప్పటివరకు చేపట్టిన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేశామని, భవిష్యత్తులో కూడా నాణ్యత, విశ్వసనీయత అంశంలో రాజీ పడేది లేదని ఆ సంస్థ స్పష్టం చేస్తుంది. విస్తృత అనుభవంతో, నగర అభివృద్ధికి నూతన హోదా సాధిస్తూ, ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంతో వినియోగదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. పెట్టుబడిలపై ఎలాంటి ఆందోళన లేకుండా, విశ్వసనీయంగా వాసవి గ్రూప్ ప్రాజెక్టులు ముందుకు సాగుతాయనీ, కొనుగోలుదారులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, పెట్టుబడికి భరోసానిస్తూ, సొంతింటి కలను సాకారం చేయడంలో కృషి చేస్తామని వెల్లడించింది.

ఉద్దేశపూర్వకంగా తమపై జరుగుతున్న దుష్ప్రచారంతో భయపడాల్సిన అవసరమే లేదనీ తెలిపారు. ఇటీవల వాసవీ అర్బన్ ప్రాజెక్టు వద్ద కొనుగోలుదారులు చేసిన ఆందోళన నేపథ్యంలో వాసవీ గ్రూప్ డైరెక్టర్ అభిషేక్ చందా మాట్లాడుతూ పలు విషయాలను ప్రస్తావించారు. "వాసవీ గ్రూప్ కొనుగోలుదారుల విశ్వసనీయతను పొందిన ఏకైక సంస్థ. అనివార్య కారణాలు, చట్టపరమైన సమస్యలతో ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగింది. కానీ ఏనాడూ కొనుగోలుదారులను ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరించలేదు. కొనుగోలుదారుల ఆందోళనతోనే టీజీ రేరా కూడా గడువు పొడిగించింది. అప్పటివరకు ప్రాజెక్టు చట్టబద్ధతను కలిగి ఉంది. ఇందులో ఎలాంటి అపోహలకు తావు లేదు" అని వివరించారు. ఆగస్టు 30న కొంపల్లిలో కస్టమర్లతో జరిగిన ప్రత్యేక సమావేశం వివరాలను కూడా వెల్లడించారు. అంతర్గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం హ్యాండోవర్ షెడ్యూల్‌ను ప్రకటించారు. అయితే అప్పటివరకు కొనుగోలుదారులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేలా నెలవారీ చొప్పన ప్రతి ప్లాట్ యజమానికి రూ. 7వేలు చెల్లిస్తామన్నారు. చట్టబద్ధంగా ఎలాంటి సంబంధం లేకున్నా... జరిగిన నష్టాన్ని, కొనుగోలుదారుల విశ్వసనీయతను కోల్పోకూడదనే ఉద్దేశంతోనే చెల్లిస్తున్నామన్నారు.

ప్రాజెక్టులోని బ్లాక్ 9 నిర్మాణం పూర్తి అయిందనీ కంపెనీ వెల్లడించింది. అయితే బ్లాక్-8లో కోర్టు కేసు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులకు అంతరాయం కలుగుతుందన్నారు. అందుకే బ్లాక్-8లో ప్లాట్లను కొనుగోలు చేసిన వారిపై అదనంగా ఎలాంటి ఆర్థిక భారం మోపకుండానే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. అవసరమైన కస్టమర్లు నిర్మాణం పూర్తైన బ్లాకులోకి మారడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీనికి అదనంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని స్పష్టం చేశారు. ఒకవేళ బ్లాక్ – 8లో ప్లాట్ కొనుగోలు చేసి, నిర్మాణం పూర్తయ్యేంత వరకు ఆగలేని వారు, నిర్మాణం పూర్తి చేసిన బ్లాకులోని ప్లాట్లను తీసుకునే ఆసక్తి ఉంటే... కంపెనీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. జీహెచ్ఎంసీ ఇచ్చే ఓసీలను కూడా త్వరలోనే మంజూరు చేస్తామని, నిర్ణీత గడువులోగా నిర్మాణంలో ఎదురైన ఇబ్బందులను అధిగమించి ప్లాట్లను అందజేస్తామన్నారు. అప్పటివరకు కొనుగోలుదారులు సహనంతో సహకరించాలనీ, ఇన్నాళ్లు చూపిన విశ్వాసానికి అనుగుణంగా కంపెనీ సహకారం ఉంటుందనీ వెల్లడించారు.



# ఓటిటిలో అదరగొడుతున్న గర్ల్‌ఫ్రెండ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గానే కాకుండా ఆమె ప్రధాన పాత్రలో నటించిన సినిమాలు కూడా కొన్ని ఈ ఏడాదిలో పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి వచ్చాయి. అయితే ఈ నవంబర్, డిసెంబర్ రెండు నెలల్లో కొన్ని వారాల గ్యాప్ లోనే ఆమె నుంచి రెండు సినిమాలు 'థామా' అలాగే 'ది గర్ల్ ఫ్రెండ్' అనే రెండు సినిమాలు వచ్చాయి. అయితే ఈ చిత్రాలు రెండూ రీసెంట్ గానే ఓటిటి ఎంట్రీ ఇచ్చాయి. మరి వీటిలో ది గర్ల్ ఫ్రెండ్ కి నెట్ ఫ్లిక్స్ లో అదిరే రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా ఇండియా వైడ్ నెంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతుంది. దీనితో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ఇక ఈ సినిమా ప్రస్తుతం పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమ్ అవుతుండగా ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి, రావు రమేష్ అలాగే రోహిణిలు సాలిడ్ పాత్రల్లో నటించారు. అలాగే హేషం అబ్దుల్ వాహాబ్ సంగీతం అందించిన ఈ సినిమాను విద్యా కొప్పినీడి అలాగే ధీరజ్ మొగిలినేనిలు నిర్మాణం వహించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.